

21st ANNIVERSARY 2004-2025

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 04-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 287 రూ॥ 6.00


# బాధితులకు పొంగులేటి అభయం!







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888


- అన్ని విధాలా బాధితులను ఆదుకుంటాం..
- అర్హులందరికీ ప్రత్యామ్నాయం చూపిస్తాం!
- అర్హులందరికీ జాగలిస్తాం.. 5 లక్షలు ఇస్తాం?
- పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీ మాత్రమే!

ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- బీఆర్ఎస్ జూటా రాజకీయాలు జనం నమ్మరు.
- పదేళ్లలో బీఆర్ఎస్ పేదలకు చేసిందేమీ లేదు.
- కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతోంది!
- ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయాలని చుస్తోంది!
- ప్రజలకు పదేళ్లు కళ్ళబొల్లి మాటలు చెప్పి ఆగం చేసింది బీఆర్ఎస్?
- బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారంలో వాస్తవం లేదు!
- మసిబూసి మారేడుకాయ చేయాలని బీఆర్ఎస్ చూస్తోంది.
- ప్రజల మీద రాజకీయం కోసం లేని ప్రేమ ను ఒలకబోస్తోంది!
- బీఆర్ఎస్ పార్టీ మోసపు మాటలు నమ్మకండి.



## పేదల కోసం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే!

హైదరాబాద్, నేటిధాత్రి:


అధికారంలో వున్నంత కాలం పేదల ముఖం చూడని బిఆర్ఎస్ పార్టీకి ప్రజల మీద పుటుక్కున ప్రేమ పుట్టుకొచ్చింది. రెండున్నరేళ్ల కాలమైనా కాంగ్రెస్ సర్కారు మీద పోరాటం చేసే వీలు కావడంలేదు. ఎక్కడా ఎలాంటి సందర్భం దొకడం లేదు. వెలుగు మట్ల ఘటన కొట్టుకుపోతున్న బిఆర్ఎస్‌కు గోదారిలో గడ్డిపరక అనుకుంటున్నారు. రాజకీయం చేయాలని చూస్తున్నారని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ సాగిస్తున్న అసత్య ప్రచారాలను ఆయన తిప్పికొట్టారు. బిఆర్ఎస్‌కు నిజంగా చిత్త శుద్ధి వుంటే ప్రజలు తిరస్కరించేవారు కాదు. ఆ సోయి కూడా ఇంకా బిఆర్ఎస్ నాయకులకు రావడం లేదని మంత్రి ఎద్దేవా చేశారు. గతంలో బిఆర్ఎస్ వాళ్లు చేసిన పాపం ప్రజలు ఇంకా మర్చిపోలేదు. పదేళ్లు బిఆర్ఎస్ నాయకులు చేసిన అన్యాయాలు, అకృత్యాలు, అక్రమాలు ఇంకా ప్రజల మనసులోనుంచి తొలగిపోలేదు. అందుకే ఏ ఎన్నికలొచ్చినా బిఆర్ఎస్ ప్రజలు తిప్పికొడుతున్నారు. తిరస్కరిస్తున్నారు. అయినా బిఆర్ఎస్ నాయకులకు, ఆ పార్టీ పెద్దలకు బుద్ధి రావడం లేదు. ఇప్పుడు తగుదునమ్మా అని చెప్పి ఖమ్మం జిల్లాలో వెలుగు మట్లలో ఏదో జరిగిపోతోందని గాయి, గాయి చేసేందుకు కట్టగట్టుకొని బయలుదేరుతున్నారు. ప్రజల మీద మొసలి కన్నీరు కారుస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని నాటకాలాడినా, ఎంత వెదవ వేషాలు వేసినా జనం నమ్మరు. అది ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ నాయకులు చేసిన దుర్మార్గాలు మర్చిపోరు. వెలుగు మట్ల ప్రాంత పజలను కడుపులో పెట్టుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే. వారిని కాపాడుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే. వారిని పునరావాసం కల్పించేంది కాంగ్రెస్ ప్రభుత్వమే. వారి ఆత్మాభిమానాన్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వమే. వారి ఆత్మ గౌరవం నిలిపేది కాంగ్రెస్ ప్రభుత్వమే. పదేళ్ల పాటు బిఆర్ఎస్ చేసిందేమీ లేదు. ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు. ఇప్పుడు తగుదునమ్మా అంటూ వచ్చి, లేనిపోని రాద్ధాంతం చేస్తే ప్రజలు కూడా నమ్మడం లేదు. వారిని ఆదరించడం లేదు. పైగా పదేళ్లు అధికారంలో వుండి చేయలేని పని వచ్చే ఎన్నికల్లో గెలిచి చేస్తామని చెప్పడమంత రాజకీయ దివాళాకోరు తనం మరొకటి వుండదు. అందుకే వెలుగు మట్ల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద పూర్తి విశ్వాసంతో వున్నారు. వారికి మంచి స్థలాలను చూసి పదిహేను పట్టాలిస్తాం. వారు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు కూడా చెల్లిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. నిజానికి వెలుగుమట్లలో ఏం జరిగిందో ఖమ్మం ప్రజలందరికీ తెలుసు. అక్కడ నిజమైన బాదితులు కేవలం 140 మంది మాత్రమే అన్నది అందిరికీ తెలుసు. ఇతరులు అక్కడికి రావడానికి, గుడిసెలు వేసుకోవడానికి, అక్రమంగా ఇండ్లు కట్టుకోవడానికి కారణం బిఆర్ఎస్ నాయకులు కాదా? అని మంత్రి ప్రశ్నించారు. ఎంత మంది ఎన్ని లక్షలు తీసుకొని వారిని మోసం చేసి ఇండ్లు కట్టుకోమని చెప్పారో అక్కడి ప్రజలే చెబుతారు. ఆ విషయాలు వదిలేసి మసిబూసి మారేడు కాయ చేయాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారు. ముఖ్యంగా గతంలో పదేళ్ల పాటు మంత్రిగా పనిచేసిన పువ్వాడ అజయ్ చేసిన అక్రమాలు జనానికి తెలియనివా? ఇలా ఇండ్ల పేరు చెప్పి లక్షలు వసూలు చేసింది పువ్యాడ అజయ్ కుమార్ కాదా? అని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ నాయకుడు పువ్వాడ అనుచరులకు అక్కడ గుడిసెలు వేసుకున్న వారు లక్షల రూపాయలు ఇచ్చిన వారిని మంత్రి మీడియా ముఖంగా హాజరుపర్చారు. ఇలా అమాయకులైన పేద ప్రజలు నుంచి డబ్బులు వసూలు చేసి వారిని జీవితాలు ఆగమయ్యేందుకు కారణమైంది బిఆర్ఎస్ నాయకులు కాదా? ఈ విషయం ఆనాడే పార్టీ పెద్దలకు తెలిసినా ఎందుకు ఉపేక్షించారు? ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదు? వెలుగుమట్లలో గుడిసెలు వేసుకున్నవారికి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు మౌళిక సదుపాయాలు కల్పించలేదు. వారికి కరంటు సరఫరా ఎందుకు చేయలేదు. ఇంటి నెంబర్లు ఎందుకు ఇవ్వలేదు. రోడ్లెందుకు వేయలేదు. మురికి కాల్వలు ఎందుకు నిర్మాణం చేపట్టలేదు. పారిశుద్య పనులు ఎందుకు నిర్వహించలేదు. వారికి కనీసం తాగేందుకు మంచి నీళ్లు కూడా ఎందుకు ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు బిఆర్ఎస్ పార్టీ వద్ద సమాధానం లేదు. కాని రాజకీయం చేయాలన్న కుతంత్రంతో వస్తున్నారు. ప్రజల మీద ఎంతో ప్రేమ వున్నట్లు నాటకాలాడుతున్నారు. ఆనాడే డబుల్ బెడ్‌రూంలు ఎందుకివ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ఏడాదిలోనే తెలంగాణ మొత్తం సుమారు 5లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేస్తున్నాం. బిఆర్ఎస్ పార్టీ నాయకల కళ్లకు కనిపించడం లేదా?

### ఈ పరిస్థితికి కారణం బీఆర్ఎస్ పార్టీ నాయకులే!

- పెద్ద ప్రజలను వంచించి మోసం చేసింది బీఆర్ఎస్ నాయకులు.
- ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు.



- పదేళ్ల నుంచి వారికి పట్టాలెందుకు ఇవ్వలేదు?
- కనీసం మిషన్ భగీరథ మంచి నీళ్లు ఎందుకివ్వలేదు?



- ఇంతవరకు ఇంటి నెంబర్లు ఎందుకివ్వలేదు?
- సంవత్సరాల తరబడి కరంట్ ఎందుకివ్వలేదు?
- గుడిసెలు వేసుకున్న వారి నుంచి ఎంతెంత వసూలు చేసారో బాధితులే చెబుతున్నారు!
- బీఆర్ఎస్ నాయకుల దొంగ నాటకాలు అందరికీ తెలుసు?
- బాధితుల సానుభూతి కోసం బీఆర్ఎస్ కొంగ జపాలు ఎవరు నమ్మరు?
- కలెక్టర్ కార్యాలయం ప్రారంభం రోజున దేరాలెందుకు కట్టారు?
- గతంలోనే నోటీసులు ఇచ్చిందెవరు?
- అప్పుడు ప్రభుత్వ భూములు అని నోటీసులు ఇచ్చింది బీఆర్ఎస్ కాదా?




వెలుగుమట్లలో నిజమైన బాదితులకు ప్రభుత్వం నూరు శాతం న్యాయం చేస్తుందని మంత్రి పొంగులేటి అభయమిస్తున్నారు. పేద ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రాజకీయాల కోసం వాడుకోదు. అవసరం తీరగానే మర్చిపోదు. అందుకే బాదితులకు మంచి స్థలంలో పట్టాలిస్తాం. వారిని అన్ని విదాలా ఆదుకుంటామని మంత్రి తెలియజేస్తున్నారు. అర్హులందరికీ ప్రత్యామ్నాం చూపిస్తామన్నారు. పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీయే అని ప్రజలందరికీ తెలుసు. బిఆర్ఎస్ బూటకపు మాటలు జనం వినరు. వారి మాటలు మరో జన్మఎత్తినా వినరు అని మంత్రి బిఆర్ఎస్ నాయకులకు చురకలంటించారు. కాంగ్రెస్ ఫ్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతోంది. అందుకే ఉడుగడుగునా అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తోంది. కాంగ్రెస్ రెండున్నరేళ్ల కాలంలో ప్రజలు ఎంతో సంతోషంగా వున్నారు. ప్రభుత్వం ఇస్తున్న అనేక సంక్షేమ పథకాలతో సంతోషంగా వున్నారు. ప్రజలు చల్లగా వుండడం బిఆర్ఎస్ నాయకులకు నచ్చడం లేదు. ప్రజలు ఆనందంగా వుంటే బిఆర్ఎస్ నాయకులు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. ఏదో హడావుడి చేసేందకు, గాయిగాయి చేసేందుకు ఒక్క రోజు వచ్చిన రాజకీయం చేశారు. ఇప్పుడెక్కడున్నారు. మంత్రిగా వుంటూ నేను అదే ప్రజల మధ్య వున్నారు. వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాను. వారికి ప్రత్యామ్నాయం చూపేందుకు కసరత్తు చేస్తున్నాను అని మంత్రి పొంగులేటి చెప్పారు. నిజం చెప్పాలంటే బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారంలో సున్నా శాతం కూడా నిజం లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లు బిఆర్ఎస్ నాయకులు చేసే కపట వేశాలు ప్రజలకు తెలియంది కాదు. అందుకే బిఆర్ఎస్ నాయకులు కంటి తుడుపు చర్యల కోసం, రాజకీయ మైలేజీ కోసం వచ్చారన్న సంగతి ప్రజలకు కూడా తెలుసు. అందుకే బిఆర్ఎస్ నాయకులు వచ్చినా వారిని ప్రజలే పట్టించుకోలేదు. అందుకే ముఖం చెల్లక అక్కడి నుంచి జారుకొని, హైదారాబాద్ నుంచి రకరకాల మాటలు మాట్లాడుతున్నారు. అంతే తప్ప బిఆర్ఎస్ నాయకులకు పేదలంటే ఎప్పుడూ ప్రేమ లేదు. వారికి పేదలకు మేలు జరగాలన్న చిత్తశుద్ధి అసలే లేదని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పేద ప్రజలను బిఆర్ఎస్ నాయకులు వంచించింది చాలనే వారిని ఖమ్మం నుంచి ప్రజలు తరిమేశారని మంత్రి అన్నారు. ఇంకా బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి రావడంలేదన్నారు. ఎల్లకాలం రాజకీయాలే చేయాలని చూస్తే మరోసారి బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు. కాంగ్రెస్ చేతిలో మరోసారి బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదన్నారు. ఇప్పటికైనా నిజం మాట్లాడడం బిఆర్ఎస్ నేతలు నేర్చుకోవాలని మంత్రి హితవు పలికారు. పదేళ్ల నుంచి పట్టాలివ్వకుండా మోసం చేసి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారు. ఆ వెలుగుమట్లలో పట్టాలివ్వడం సాధ్యం కాదని బిఆర్ఎస్ నాయకులకు తెలుసు. పైగా లంచాలు తీసుకొని పట్టాలివ్వడం ప్రజలను మభ్యపెట్టినంత సులువు కాదని బిఆర్ఎస్ నాయకులకు తెలియంది కాదు. ఎంత కాలం ప్రజలను మోసం చేయాలని చూస్తారు? ప్రజలు బిఆర్ఎస్ నాయకులను ఛీ కొడుతున్నా వారికి సిగ్గు రావడం లేదని మంత్రి పొంగులేటి అన్నారు. గుడిసెలు వేసుకున్న వారి నుంచి ఎంతెంత వసూలు చేశారో ప్రజలకు తెలుసు. ఇంకా ఎందుకీ దొంగనాటకాలు అని మంత్రి నిలదీశారు. బాధితుల సానుభూతి కోసం బిఆర్ఎస్ నాయకులు ఎన్ని కొంగజపాలు చేసినా జనం నమ్మరని మంత్రి ఎద్దేవా చేశారు. గతంలోనే వెలుగు మట్ల ప్రజలకు నోటీసులు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీకి బాధితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి చురకలంటించారు. పేదలకు ఎప్పుడు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ తప్ప మరే పార్టీ కాదని మంత్రి పొంగులేటి గుర్తుచేశారు.



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



బుధవారం 04-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 287 రూ॥ 6.00




## ఇరాన్‌లో ఉద్రిక్తతలు..

ప్రధాని మౌనాన్ని వీడాలి: రాహుల్ గాంధీ



ఇంటర్నెట్ డెస్క్:
ఇరాన్ అధినేత అయతుల్లా ఖమేనీ మరణంపై ప్రధాని నరేంద్ర మోదీ

04 లో


## ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

మోడీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోడీ ప్రభుత్వం మౌనం

04 లో




## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి

- పాలకల్తీకి ప్రభుత్వానిదే బాధ్యత
- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

భద్రాచలం, నేటిధాత్రి:
భద్రాచలం చుట్టూ ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణాకు ఇవ్వాలని

04 లో



## సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు

హైదరాబాద/తిరుపతి, నేటిధాత్రి:
సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా

04 లో

ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు

# పనిచేయండి



కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాపాలనలో 'ప్రజలే కేంద్రంగా' పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశర చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.



## రాజ్యసభ స్థానాలు.. ఒకరికా? ఇద్దరికా? రేపు క్లారిటీ

తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం

04 లో



## ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు

హైదరాబాద్ , నేటిధాత్రి:
ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు

04 లో

## అటవీశాఖ హనుమాన్ ప్రాజెక్ట్



- జల్‌జీవన్ తదితర పనులపై చర్చ
- సీఎం చంద్రబాబుతో పవన్ కళయాణ్ భేటీ

అమరావతి, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం భేటీ అయ్యారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, అటవీ శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై ఇరువురు చర్చించారు. జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి, నిధుల వినియోగం, పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి కేటాయించిన నిధులు, నియోజకవర్గాల వారీగా జరిగిన కేటాయింపులు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పంచాయతీల్లో చేపట్టిన 'మ్యాజిక్ డ్రెయిన్స్' పనుల గురించి సీఎంకు డిప్యూటీ సీఎం వివరించారు. అన్ని పంచాయతీల్లో ఈ తరహా డ్రెయిన్లు నిర్మించడం ద్వారా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని ఇరువురు చర్చించారు. నీటిపారుదల శాఖ పరిధిలోని డ్రైనేజీల్లో పూడిక తీత అంశాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రస్తావించారు. వేసవిలోనే పూడిక తీత పనులు చేపట్టి.. రైతులు పంటలు వేసేలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించారు. అటవీ శాఖ చేపట్టిన 'హనుమాన్ ప్రాజెక్ట్' వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించారు.

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

- ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



హైదరాబాద్, నేటిధాత్రి:
మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్నానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

తెలంగాణలో అప్పు చేయకుండా

# పూటగడవని స్థితి

హైదరాబాద్, నేటిధాత్రి:
అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు. ఖజానా ఖాళీ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. 'రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్'గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దుత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. 'స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు. ఈ నిధులతో మురుగునీటి నాళాలు, రోడ్లు, రైల్వేలు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, మెడికల్- నర్సింగ్ కాలేజీలు, పాఠశాలలు, హాస్టళ్లు, పర్యాటక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం, గోదావరి - మూసీ నది అనుసంధానం, మూసీ నది సుందరీకరణ, స్మార్ట్ సిటీ మిషన్‌లో రాష్ట్ర వాటా నిధులు, వరదల వలన పాడైపోయిన నిర్మాణాల పునరుద్ధరణ, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో రాష్ట్ర వాటా నిధులు వంటి అనేక ప్రాజెక్టులకు సాస్కి నిధులను ఖర్చు చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్ ఫేజ్ - ఎఎ కోసం రూ.200 కోట్లు, మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ కోసం రూ.114 కోట్లు, స్మార్ట్ సిటీస్ పథకం కోసం రూ.315 కోట్లు, పీఎం గ్రామ సడక్ యోజన కోసం రూ. 674 కోట్లు, ఓఆర్ఆర్ - ఆర్ఆర్ఆర్ మధ్య రేడియల్ రోడ్ల నిర్మాణం కోసం రూ.200 కోట్లు, సిద్ధిపేట బైపాస్ రోడ్డు కోసం రూ. 110 కోట్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 388 కోట్లు, పలు హాస్టళ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్లు వంటి ప్రాజెక్టులు ఉన్నాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. జీతాలు, సంక్షేమ పథకాలు, రైతు భరోసా వంటి వాటికి కూడా ఋణాలపై ఆధారపడుతోందని కేంద్రమంత్రి తెలిపారు. రాష్ట్ర తలసరి అప్పు పెరుగుతోందన్నారు. 2014 లో మిగులు నిధులతో ఏర్పడిన రాష్ట్రానికి గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో, గత 27 నెలల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు పట్టిన దుస్థితికి నేటి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అద్దం పడుతోందని విమర్శించారు. మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే రాష్ట్ర బ్జడెట్ సమావేశాలకు ముందుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



- ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం
- ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

## ఏనుగుల సమస్య పరిష్కరించాం

- హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సీఎం
- అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు
- ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఎపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఎపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర



04 లో

## పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

వడదెబ్బకు ముందే అప్రమత్తత అవసరం!



- రాయలసీమ, కోస్తా జిల్లాల్లో మండుతున్న ఎండలు
- వడగాలులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి
- గ్రామాల్లో తాగునీరు, పశుగ్రాసం ప్రణాళికలు అత్యవసరం
- కూలీలు, నిర్మాణ కార్మికులే ఎక్కువగా ప్రభావితులు
- భూగర్భజలాల క్షీణతతో సాగునీటి సంక్షోభం భయం
- ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలి
- వేసవి కార్యాచరణ ప్రణాళికలు గ్రామస్థాయి వరకు అమలు చేయాలి

నేటిధాత్రి డెస్క్ :
వేసవి రాకముందే రాష్ట్రంలో ఎండలు మండుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత రెండు మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నాయి. మంగళవారం రాయలసీమ జిల్లాలతో పాటు కోస్తా ప్రాంతాల్లో కూడా 35 నుండి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో చినుకులు పడినప్పటికీ, ఎక్కువ జిల్లాల్లో సూర్య ప్రతాపమే కొనసాగుతోంది.
భారత వాతావరణ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం దేశ చరిత్రలో అత్యంత వేడి నమోదైన సంవత్సరాల్లో ఒకటిగా నిలిచింది. ఆ సంవత్సరంలో రాష్ట్ర సగటు ఉష్ణోగ్రతలు సుమారు 1 నుండి 1.5 డిగ్రీల వరకు అధికంగా

04 లో

## మృతదేహాన్ని పీక్కుతిన్న కుక్కలు

### జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం

మహబూబ్‌నగర్, నేటిధాత్రి ప్రతినిధి :
జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మార్చురీ గదిలో ఉంచిన మృతదేహాన్ని కుక్క పీక్కుతినడం తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటనపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తీవ్రంగా స్పందించారు.
"ఇంత దారుణమైన సంఘటన గతంలో ఎప్పుడూ చూడలేదు. ఇది వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం" అని ఆయన విమర్శించారు. ఆసుపత్రిలో అడుగడుగునా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆసుపత్రులను అభివృద్ధి చేశామని, పేదలకు మెరుగైన వైద్యం అందించామని పేర్కొన్నారు. 2024 జూన్‌లోనే కొత్త మార్చురీ భవనం పూర్తయినా వాడకంలోకి తేలేదని ప్రశ్నించారు. పాత మార్చురీలో ఫ్రీజర్లు, స్ట్రెచర్లు ఎక్కడ పోయాయని నిలదీశారు.
సీఎం సొంత జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న జిల్లాలో ఇలాంటి ఘటన జరగడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలు సమస్యను ప్రస్తావిస్తే వారిపైనే ఎదురుదాడి చేయడం బాధాకరమన్నారు.



#### ఘటన వివరాలు

జడ్చర్ల మండలం నాగసాలకు చెందిన భీమేశ్ (32) ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతిచెందాడు. రెండు రోజుల తరువాత మృతదేహం లభ్యం కావడంతో పోలీసులు మార్చురీకి తరలించారు. బంధువులు అక్కడకు చేరుకున్న సమయంలో మార్చురీ నుంచి కుక్కల శబ్దం రావడంతో లోపలికి వెళ్లి చూసారు. అక్కడ ఒక కుక్క మృతదేహాన్ని పీక్కుతినడం గమనించి వారు షాక్‌కు గురయ్యారు. ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

#### ప్రభుత్వ చర్యలు

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. విచారణ చేపట్టిన వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ నివేదిక ఆధారంగా నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. మృతదేహాలను భద్రపరచడానికి ఫ్రీజర్లు లేకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యం కారణమని ప్రాథమికంగా తేలింది.
ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



- నలుగురు సిబ్బంది సస్పెన్షన్
- వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆరోపణలు
- మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తీవ్ర ఆగ్రహం
- కొత్త మార్చురీ భవనం వాడకంలోకి రాకపోవడంపై ప్రశ్నలు




# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

బుధవారం 04-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 287 రూ॥ 6.00





21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

## వడదెబ్బకు ముందే అప్రమత్తత అవసరం!



- రాయలసీమ, కోస్తా జిల్లాల్లో మండుతున్న ఎండలు
- వడగాలులపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలి
- గ్రామాల్లో తాగునీరు, పశుగ్రాసం ప్రణాళికలు అత్యవసరం
- కూలీలు, నిర్మాణ కార్మికులే ఎక్కువగా ప్రభావితులు
- భూగర్భజలాల క్షీణతతో సాగునీటి సంక్షోభం భయం
- ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలి
- వేసవి కార్యాచరణ ప్రణాళికలు గ్రామస్థాయి వరకు అమలు చేయాలి

నేటిధాత్రి డెస్క్ :
వేసవి రాకముందే రాష్ట్రంలో ఎండలు మండుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత రెండు మూడు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 35 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నాయి. మంగళవారం రాయలసీమ జిల్లాలతో పాటు కోస్తా ప్రాంతాల్లో కూడా 35 నుండి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో చినుకులు పడినప్పటికీ, ఎక్కువ జిల్లాల్లో సూర్య ప్రతాపమే కొనసాగుతోంది.
భారత వాతావరణ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024 సంవత్సరం దేశ చరిత్రలో అత్యంత వేడి నమోదైన సంవత్సరాల్లో ఒకటిగా నిలిచింది. ఆ సంవత్సరంలో రాష్ట్ర సగటు ఉష్ణోగ్రతలు సుమారు 1 నుండి 1.5 డిగ్రీల వరకు అధికంగా నమోదయ్యాయని విశ్లేషణలు చెబుతున్నాయి. గత ఏడాది అనంతపురం, కర్నూలు, నంద్యాల, గుంటూరు జిల్లాల్లో 45 నుండి 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదైన విషయం తెలిసిందే.
సాధారణంగా మార్చి మధ్య నుంచి మండే ఎండలు ఈసారి ఫిబ్రవరిలోనే ప్రారంభమవడం ముందస్తు హెచ్చరికగా భావించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. 2010 తర్వాత ప్రతి ఐదు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. 2024 వేసవిలో దేశవ్యాప్తంగా వడదెబ్బ కేసులు గణనీయంగా పెరిగినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తాత్కాలిక గణాంకాలు వెల్లడించాయి. రాష్ట్రంలో కూడా గత వేసవిలో వడదెబ్బ కారణంగా రెండు డజన్లకు పైగా మరణాలు నమోదైనట్లు సమాచారం.
వడగాలులు కేవలం ఆరోగ్య సమస్యలకే పరిమితం కావడం లేదు. నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ఉపాధి శ్రామికులు, రోడ్లపై పనులు చేసే కష్టజీవులే ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. ఉష్ణోగ్రతల పెరుగుదల తాగునీరు, సాగునీటి అవసరాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. భూగర్భజలాల క్షీణత, విద్యుత్ వినియోగం పెరుగుదల వంటి అంశాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై కూడా భారం మోపే ప్రమాదం ఉంది.
ఈ నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం వేసవి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా గ్రామస్థాయి వరకు అమలయ్యేలా చూడాలి. ముందస్తు హెచ్చరికలు, పనివేళల్లో మార్పులు, తాగునీటి అందుబాటు, పశుగ్రాసం ప్రణాళికలు, గ్రీన్ కవర్ పెంపు, ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు వంటి చర్యలు సమర్థవంతంగా అమలు చేస్తే ప్రాణనష్టం గణనీయంగా తగ్గించవచ్చని అనుభవాలు చెబుతున్నాయి.
ప్రతి సంవత్సరం తీవ్రత పెరుగుతున్న ఈ వాతావరణ వైపరీత్యాన్ని నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చే పరిస్థితులు ఏర్పడవచ్చని హెచ్చరికలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# అమెజాన్ డేటా సంటర్లపై డ్రోన్ దాడి

## ధృవీకరించిన అమెజాన్ వెబ్ సర్వీసెస్





టెహ్రాన్, నేటిధాత్రి:
అమెరికా - ఇజ్రాయెల్ సైనిక చర్యలకు ప్రతీకారంగా పశ్చిమాసియాపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఈ క్రమంలో అక్కడి అమెజాన్ డేటా సెంటర్లపై డ్రోన్ దాడులు జరిగినట్లు వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ దాడులు నిజమేనని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ధ్రువీకరించింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని తమ రెండు డేటా సెంటర్లను డ్రోన్లు నేరుగా ఢీకొట్టాయని అమెజాన్ పేర్కొంది. దీంతో పశ్చిమాసియాలోని కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ సర్వీసుల్లో అంతరాయం కలిగినట్లు తెలిపింది. బహ్రెయిన్‌లోని డేటా సెంటర్ సమీపంలో జరిగిన దాడి వల్ల మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో ఉద్యోగులు ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం గురించి సంస్థ స్పష్టం చేయలేదు. సర్వీసుల పునరుద్ధరణకు తమ సిబ్బంది స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పింది. సర్వీసుల్లో అంతరాయం కారణంగా ప్రభావితమైన వినియోగదారులు కీలకమైన డేటాను బ్యాకప్ చేసుకోవాలని.. ఇతర ప్రాంతాల్లోని అమెజాన్ సర్వీసులకు మారాలని సూచించింది.

# ఖమేనీ హత్యపై మౌనమెందుకు?

## మోదీ తీరుపై మండిపడ్డ సోనియాగాంధీ

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఇరాన్ అధ్యక్షుడు అయాతుల్లా అలీ ఖమేనీ హత్యపై మోదీ ప్రభుత్వం మౌనం వహించడంపై కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మౌనం వహించడం తటస్థంగా లేదని, బదులుగా ఇది పరాజయమని అన్నారు. భారత విదేశాంగ విధాన లక్ష్యం, విశ్వసనీయతపై సందేహం లేవనెత్తుతోందని అన్నారు. బడ్జెట్ సమావేశాల రెండవ భాగం కోసం పార్లమెంట్ తిరిగి సమావేశమైనపుడు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నంపై ప్రభుత్వ 'ఇబ్బందికరమైన నిశ్శబ్దం' గురించి బహిరంగంగా మరియు ఎగవేయకుండా చర్చించాలని అన్నారు. జాతీయ మీడియాలో ప్రచురితమైన తన వ్యాసంలో సోనియాగాంధీ మాట్లాడుతూ.. నైతిక బలాన్ని మనం తిరిగి కనుగొని దానిని స్పష్టత మరియు నిబద్ధతతో వ్యక్తీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇరాన్ అధ్యక్షుడు ఖమేనీని హత్య చేసినట్లు అమెరికా మరియు ఇజ్రాయిల్ ధృవీకరించింది. అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న చర్చల సమయంలో దేశాధినేతను హత్య చేయడం సమకాలీన అంతర్జాతీయ సంబంధాల్లో తీవ్ర చీలికను సూచిస్తుందని అన్నారు. అయితే, ఈ ఘటన షాక్‌కు మించి, భారత ప్రభుత్వ మౌనం కూడా అంతే దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. భారత ప్రభుత్వం హత్యను లేదా ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఖండించడం మానుకుందని ఆమె పేర్కొన్నారు.

# ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపాలి



భద్రాచలం, నేటిధాత్రి:
భద్రాచలం చుట్టు ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని సీపీఐ తరఫున కోరుతున్నామని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. విభజన సందర్భంగా ఏపిలో కలిపిన ఆ ఐదు గ్రామాలు తెలంగాణలో తిరిగి విలీనం చేయాలన్నారు. లేకుంటే తీవ్ర సమస్యలు వస్తాయన్నారు. ధార్మిక సంస్థల్లో కలిసికట్టుగా పాలసీలు తీసుకురావటం ద్వారానే లడ్డు కల్తీ లాంటి సమస్యలు ఆగుతాయని స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నిజాయితీగా ఉంటే ఎవరూ ఏమీ చేయలేరని, శ్రీలక్ష్మి చేసిన చిన్న తప్పిదం వలన ఆమె కెరీర్ దెబ్బతిన్నదన్నారు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ప్రలోభాలకు లొంగడంతోనే వ్యవస్థలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ లో జరిగిన దుర్ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని నారాయణ పేర్కొన్నారు. కల్తీ పాలు తాగటం వలన ప్రజలు చనిపోతున్నారని, డెయిరీలపై ప్రభుత్వ నియంత్రణ ఏమైందని ప్రశ్నించారు. నక్సలైట్లను చంపవచ్చు కానీ నక్సలిజాన్ని అంతం చేయలేరన్నారు. పేదరిక నిర్మూలన జరిగితే నక్సలిజం అవసరమే రాదన్నారు. అరవింద్ కేజీవ్రాల్‌ను అణగదొక్కాలని అవినీతి మరక అంటించారని ఆరోపించారు. ప్రధాని మోడీ, అమిత్ షా కనుసన్నల్లోనే సీబీఐ పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి కూటమి ప్రభుత్వానికి తేడా ఏమీ లేదన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు ఆరు వేల కోట్లు ఉన్నాయని.. రెండు వేల కోట్లు విడుదల చేస్తే బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ కేసును సీఎం చంద్రబాబు మధ్యవర్తిత్వానికి అప్పగించాలని నారాయణ కోరారు. అమెరికాకు ఎవరు ఎదురు తిరిగినా వారిపై ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దాడులకు దిగడం దారుణమని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు యుద్ధం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇరాన్ తన స్వయం ప్రతిపత్తిని కాపాడుకునే ప్రయత్నంలో యుద్ధం చేస్తుందన్నారు. దురాక్రమణ చేసేందుకే పలు కారణాలు చూపి యుద్ధం ప్రారంభించిందని అమెరికాపై మండిపడ్డారు. ప్రధాని మోదీ చొరవ తీసుకుని ప్రపంచ దేశాల సమన్వయంతో ట్రంప్‌తో మాట్లాడి యుద్ధం ఆపేలా ప్రయత్నం చేయాలని కోరారు.

# సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

## నేడు వేకువ జామున తిరిగి దర్శనాలు

హైదరాబాద్/తిరుపతి, నేటిధాత్రి:
సంపూర్ణ చందగ్రహణం కారణంగా మంగళవారం ఆలయాలు మూతపడ్డాయి. సంప్రదాయ ఆచారాలను అనుసరిస్తూ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ప్రముఖ దేవాలయాలను తాత్కాలికంగా మూసేశారు. గ్రహణం ముగిసిన అనంతరం శుద్ధి కార్యక్రమాల తర్వాత మాత్రమే భక్తులకు దర్శనానికి అనుమతి ఇస్తారు. చందగ్రహణం కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానాల పరిధిలోని దాదాపు ఆలయాలన్నీ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటలకు వరకు మూసివేసారు. అనంతరం ఆలయ శుద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి భక్తులకు దర్శనాలు పునఃప్రారంభం అవుతాయి. గ్రహణం నేపథ్యంలో టీటీడీ నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కేంద్రాలు కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. చందగ్రహణం కారణంగా దర్శన సమయాల్లో మార్పులు చోటుచేసుకున్నందున, భక్తులు ముందస్తుగా సమాచారం తెలుసుకుని తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలం, సింహాచలం, ద్వారకా తిరుమల అత్యంత ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రాలతో సహా పలు ఆలయాలు మూసివేశారు. సంపూర్ణ చందగ్రహణం సందర్భంగా తెలంగాణలోని పలు ప్రముఖ ఆలయాలను తాత్కాలికంగా మూసేశారు. జగిత్యాల జిల్లాలోని ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ఉదయం 9 గంటలకు మూసేశారు. తిరిగి బుధవారం ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. నిర్మల్ జిల్లా బాసర ఆలయాన్ని కూడా మూసివేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం, శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలు ఉదయం 6.15 నుంచి సాయంత్రం 7.15 వరకు మూసివేసారు. అనంతరం పుణ్యాహవాచనం, సంప్రోక్షణ నిర్వహించి భక్తులకు దర్శనం అనుమతిస్తారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు కూడా మూసివేసారు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరిచి శుద్ధి, సంప్రోక్షణ నిర్వహించి, అనంతరం నిత్యపూజల తర్వాత దర్శనాలు ప్రారంభిస్తారు. ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయాన్ని గ్రహణం కారణంగా మూసి వేసారు. ఉదయం సంప్రోక్షణ, అభిషేక పూజల అనంతరం భక్తులకు అనుమతి ఇస్తారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయాన్ని ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7.30 వరకు మూసివేసారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ తర్వాత భక్తులకు దర్శనం కల్పిస్తారు. భక్తులు ఆలయ సమయాలను గమనించి దర్శనానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.

# బస్సులో అకస్మాత్తుగా మంటలు

## పూర్తిగా కాలిపోయిన బస్సు..తప్పిన ముప్పు

విశాఖపట్టణం, నేటిధాత్రి:
విశాఖ నగరంలోని రుషికొండ బీచ్ రోడ్డులో మంగళవారం ఉదయం భారీ ప్రమాదం తప్పింది. ఓ ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మంటలు అంటుకోగానే డ్రైవర్ చాకచక్యంగా బస్సులో నుంచి దూకి తప్పించుకున్నాడు. నగరంలోని గవర్నర్ బంగ్లా ప్రాంతం నుంచి భీమిలిలోని ఓ ప్రైవేటు పాఠశాలకు వెళ్లేందుకు ఉదయం 6 గంటల సమయంలో బస్సు బయలుదేరింది. రుషికొండ సమీపంలోకి రాగానే ఇంజిన్ భాగం నుంచి దట్టమైన పొగలు రావడాన్ని గమనించిన డ్రైవర్ రాజేష్, వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డు పక్కకు నిలిపి కిందకు దిగిపోయారు. చూస్తుండగానే మంటలు బస్సు మొత్తానికి వ్యాపించాయి. ప్రమాద సమయంలో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఈ ఘటనపై పీఎం పాలెం పోలీసులు విచారణ చేపట్టారు.

# రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగు

## విశాఖకు తిరిగి ఐబీఎం రాక: డోలా

అమరావతి, నేటిధాత్రి:
వైకాపా హయాంలో రాష్ట్రం నుంచి తరిమేసిన కంపెనీలన్నీ నేడు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో మళ్లీ తిరిగొస్తున్నాయని మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి అన్నారు. పారిశ్రామికాభివృద్ధి శరవేగంగా సాగుతోందన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీ ఐబీఎం.. విశాఖలో మళ్లీ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు రావడం శుభపరిణామమని చెప్పారు. రానున్న మూడేళ్లలో ఆ సంస్థ రూ.322 కోట్ల విలువైన ఐటీ ఉత్పత్తులను ఎగుమతి చేయనుందని మంత్రి అన్నారు. దీనివల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా యువతకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. నాడు కమీషన్ల కక్కుర్తితో జగన్ అండ్ కో రాష్ట్రంలోని పరిశ్రమలను తరిమేసి యువతను రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని చెప్పారు.

# పశ్చిమాసియా ఘర్షణలు

## ముగ్గురు భారత నావికుల మృతి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియా ఘర్షణల్లో ఇప్పటివరకు భారతదేశానికి చెందిన ముగ్గురు నావికులు మృతి చెందినట్లు షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ వెల్లడించింది. ఒమన్ తీర ప్రాంతాల్లో ఉన్న పలు వాణిజ్య నౌకలపై ఇరాన్ చేసిన దాడుల్లో ముగ్గురు భారతీయులు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో షిప్ ఆపరేటర్లకు అడ్వైజరీ జారీ చేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్, హోర్ముజ్ జలసంధి, పర్షియన్ గల్ఫ్‌లో పరిస్థితులను గమనిస్తున్నామని పేర్కొంది. ఆయా ప్రాంతాల్లో క్షిపణి, డ్రోన్ కార్యకలాపాలకు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని తెలిపింది. షిప్ ఆపరేటర్ల భద్రతను కచ్చితంగా దృష్టిలోఉంచుకోవాలని.. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే రిపోర్టు చేయాలని సూచించింది. తాజా నివేదికల ప్రకారం.. భారత జెండా ఉన్న నౌకలను బంధించినట్లు ఎటువంటి సమాచారం రాలేదని షిప్పింగ్ డైరెక్టర్ జనరల్ శ్యామ్ జగన్నాథన్ పేర్కొన్నారు. ఇప్పటివరకు రక్షించిన సిబ్బందిని స్వదేశానికి రప్పించడానికి ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం చర్యలు తీసుకుంటుందన్నారు. పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు పెరుగుతున్నందున పర్షియన్ గల్ఫ్ సమీపంలో చిక్కుకొన్న భారతీయ నావికులకు తక్షణ సాయం అందించడానికి.. వారిని భారత్‌కు తరలించడానికి ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యుద్ధం వల్ల ప్రభావితులైన భారత నావికులతో ఈ బృందంలోని అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతారన్నారు. నావికుల కుటుంబాలు, షిప్పింగ్ కంపెనీలు, ట్రేడ్ యూనియన్లు, విదేశాలలో ఉన్న భారతీయ మిషన్లు, సంబంధిత పోర్ట్ అధికారులతోనూ ఈ బృందం సమన్వయం చేసుకుంటుందన్నారు.

# కేసీఆర్ హోలీ శుభాకాంక్షలు



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో హోలీ కొత్త ఆశలు, విశ్వాసాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరి నడుమ ప్రేమాభిమానాలను విరజిమ్మే రంగుల పండుగగా, హోలీ పండుగ భారతీయ సంప్రదాయంలో ప్రత్యేకతను సంతరించుకున్నది అని కేసీఆర్ అన్నారు. ఆకులు రాలే శిశిరం నుంచి కొత్త చిగురులు తొడిగే వసంతానికి బాటలు వేస్తూ, ప్రకృతిలో నూతనత్వానికి సూచకంగా హోలీ నిలుస్తుందని కేసీఆర్ తెలిపారు. ఆశలు అడుగంటి ఉన్న తెలంగాణ ప్రజల్లో, కొత్త ఆశలు విశ్వాసాలు తిరిగి పుంజుకోవాలని, ప్రజల నడుమ మరింతగా సహోదరతత్వం పెంపొందాలని హోలీ సందర్భంగా కేసీఆర్ ఆకాంక్షించారు.

# కుటుంబ కలహాలు

## ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య

భువనగిరి, నేటిధాత్రి: కుటుంబ కలహాలు మరో ఇంటిని చిదిమేశాయి. ఇద్దరు పిల్లల్ని చంపి, ఓ తల్లి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గొల్లగూడెం గ్రామానికి చెందిన మేకల మహేశ్ యాదవ్, ఐశ్వర్య దంపతుల మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. దీంతో తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది. సోమవారం నాడు ఐశ్వర్య కుటుంబసభ్యులు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు. కానీ అదే రోజు రాత్రి ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి ఐశ్వర్య చంపేసింది. అనంతరం ఆమె కూడా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# రాజ్యసభ స్థానాలు.. ఒకరికా? ఇద్దరికా? రేపు క్లారిటీ: మహేష్ గౌడ్

హైదరాబాద్, నేటిధాత్రి:
రాజ్యసభ స్థానాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సమర్థవంతమైన నలుగురు బీసీ నేతలు రాజ్యసభ అవకాశం ఇవ్వాలని అడుగుతున్నారని తెలిపారు. రాష్ట్రం నుంచి ఒకరికి ఇస్తారా? లేదా ఇద్దరికి ఇస్తారా అనేది రేపు(బుధవారం) తెలుస్తుందన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి రాజ్యసభ స్థానం కోసం అడగడం లేదని చెప్పారు. కార్పొరేట్ శక్తులకు బీఆర్ఎస్ రాజ్యసభ అవకాశాలు ఇచ్చిందని విమర్శించారు.
తెలంగాణ కోసం పనిచేసిన వారిలో ఒక్కరికైనా బీఆర్ఎస్ రాజ్యసభ ఛాన్స్ ఇచ్చిందా? అని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. మార్చి నెలలో కొన్ని కార్పొరేషన్ పదవులు ఇస్తామని, ప్రస్తుతం వాటిపై కసరత్తు జరుగుతోందని మహేష్ గౌడ్ తెలిపారు. పినరయి విజయన్ వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారని చెప్పారు. రాజకీయాల కోసమే విజయ్ మాట్లాడుతున్నారని, కేరళంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు.

### మావోయిస్టులు వస్తే ఆహ్వానిస్తాం..

నమ్ముకున్న సిద్ధాంతం కోసం మావోయిస్టులు దశాబ్దాలుగా పనిచేశారని టీపీసీసీ చీఫ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ కగార్‌ను తాము వ్యతిరేకించామని తెలిపారు. పాకిస్థాన్‌తో చర్చలకు ఒప్పుకున్న మోదీ మావోయిస్టులతో చర్చలకు ఒప్పుకోలేదని విమర్శించారు. వారి సిద్ధాంతంతో తమకు భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల కోసం పోరాడిన వారిపై గౌరవం ఉంటుందని చెప్పారు. తామైనా, మావోయిస్టులయినా పేద ప్రజల కోసమే పోరాటం చేశామని.. లొంగిపోయిన మావోయిస్టులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆహ్వానిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఇరాన్‌లో ఉద్రిక్తతలు..ప్రధాని మౌనాన్ని వీడాలి: రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:
ఇరాన్ అధినేత అయతుల్లా ఖమేనీ మరణంపై ప్రధాని నరేంద్ర మోదీ మౌనాన్ని వీడాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇలాంటి పరిణామాలను ఖండిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అన్నారు. ఇరాన్‌పై ఏకపక్షంగా జరుగుతున్న దాడులు, గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న దాడులను ఖండించాలని స్పష్టం చేశారు. ఈ పరిస్థితుల్లో మౌనం దాలిస్తే ప్రపంచంలో భారత్ స్థాయి దిగజారే అవకాశం ఉందని అన్నారు.
ఇరాన్‌కు ఇజ్రాయెల్, అమెరికాలకు మధ్య ఘర్షణలు మరింత విస్తృతమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ఇది మధ్య ప్రాచ్యాన్ని మరింత అస్థిరతలోకి నెడుతుందని చెప్పారు. భారతీయులతో సహా అక్కడ కోట్లాది మంది అనిశ్చితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. భద్రతాపరమైన భయాలు ఉన్నప్పటికీ ఒక దేశ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడం పరిస్థితిని మరింత దిగజారుస్తుందని రాహుల్ గాంధీ హెచ్చరించారు. చర్చలు, సంయమనంతోనే శాంతి స్థాపనకు బాటలు పరచగలుగుతామని చెప్పారు.
నైతికత విషయంలో భారత్ స్పష్టంగా ఉండాలని రాహుల్ గాంధీ అన్నారు. అంతర్జాతీయ చట్టాలు, మానవాళి తరఫున వాణిని వినిపించే ధైర్య స్థైర్యాలు ఉండాలని అన్నారు. సార్వభౌమత్వం, శాంతియుత మార్గాల్లో వివాదాల పరిష్కారం పునాదులుగా భారత విదేశాంగ విధానం రూపొందిందని అన్నారు. ఈ విధానాన్ని ఒకే రీతిన కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో ప్రధాని తన అభిప్రాయాన్ని స్పష్టం చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అమెరికా, ఇజ్రాయెల్‌లు జరిపిన సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే.

# ఏజెన్సీ, చిత్తూరుల్లో ఏనుగుల సమస్య పరిష్కరించాం

- హనుమాన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన డిప్యూటి సీఎం
- అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు
- ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా పవన్ కళ్యాణ్

అమరావతి, నేటిధాత్రి:
రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, చిత్తూరు జిల్లాలో ఏనుగుల సమస్యను పరిష్కరించామని ఏపి డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం వన్యప్రాణుల సంరక్షణ కోసం ఏపి ప్రభుత్వం 'హనుమాన్' ప్రాజెక్టు ప్రారంభోత్సవంను మంగళగిరిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. అటవీ సరిహద్దు గ్రామాల్లో అలర్ట్ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అటవీశాఖ చరిత్రలో ఇదో కీలక అడుగు అని చెప్పారు. వన్యప్రాణులు, మనుషుల మధ్య సంఘర్షణ తగ్గించేందుకే ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి కందుల దుర్గేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవ – వన్యప్రాణుల సంఘర్షణను నివారించి, సహాయం అందించే 'హనుమాన్' ఫౌండేషన్ ప్రాజెక్టును డిప్యూటీ సీఎం ప్రారంభించారు. జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్‌ను కూడా ఆవిష్కరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అటవీ శాఖ చరిత్రలో నేడు కీలకమైన రోజన్నారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా మానవ – వన్యప్రాణి సంఘర్షణను తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. వన్యప్రాణుల వల్ల పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఈ ప్రాజెక్టు సహాయపడుతుందని తెలిపారు. ఏదైనా ఘటన జరిగిన వెంటనే స్పందించి సహాయ చర్యలు చేపట్టడం, పరిహారం అందించడం హనుమాన్ ఫౌండేషన్ బాధ్యత అని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రాజెక్టులో 100 వాహనాలను అటవీ శాఖకు అందించామని పవన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19 అత్యవసర సహాయ బృందాలను సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఏడు చోట్ల అత్యవసర చికిత్స, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వన్యప్రాణుల దాడుల్లో గాయపడిన, మరణించిన వారికి 4 కోట్ల రూపాయల పరిహారం చెల్లించామన్నారు. మార్కెట్ విలువ ఆధారంగా పంట నష్ట పరిహారం ఇస్తున్నామని వెల్లడించారు. కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులు తెచ్చి అడవి ఏనుగులను కట్టడి చేశామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. వన్యప్రాణి సంరక్షణను బాధ్యతగా చేపట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూమిపై మనుషులతో పాటు జంతువులకూ స్థానం ఉందని ఆయన అన్నారు. హనుమాన్ ప్రాజెక్టును పకడ్బంధీగా రూపొందించిన అటవీ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాజెక్టులో స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కూడా తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. కార్యక్రమంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన వన్యప్రాణుల సంరక్షణ ప్రదర్శనను పవన్ తిలకించారు. అటవీ వన్యప్రాణి సంరక్షణలో పాలుపంచుకున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వాలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. హనుమాన్ ప్రాజెక్టు ద్వారా అటవీ శాఖకు రెస్క్యూ వాహనాలు, అంబులెన్సులను డిప్యూటీ సీఎం పవన్ అందజేశారు.

# తెలంగాణ హైకోర్టుకు బాంబు బెదిరింపు

## వారంలో ఇది రెండోసారి

హైదరాబాద, నేటిధాత్రి:
తెలంగాణ హైకోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం రేగింది. ప్రోటోకాల్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గుర్తు తెలియని వ్యక్తులు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. వెంటనే అప్రమత్తమైన సీఐఎస్ఎఫ్ అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కోర్టు పరిసరాలను ఖాళీ చేయించి తనిఖీలు ప్రారంభించారు. బాంబు స్క్వాడ్, క్లూస్ టీమ్‌లు రంగంలోకి దిగి ప్రతి మూలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. వారం రోజుల వ్యవధిలో రెండోసారి బాంబు బెదిరింపు రావడం గమనార్హం. ఇటీవల కూడా ఇలాంటి ఈ-మెయిల్ రావడంతో భద్రతా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణ కోర్టులను లక్ష్యంగా చేసుకుని తమిళనాడు పేరుతో ఈ-మెయిల్ పంపినట్లు సమాచారం.ఈ -మెయిల్ మూలాన్ని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రస్తుతం హైకోర్టు ప్రాంగణంలో భద్రతను మరింత పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా ఉంచారు.

# యుద్ధవేళ..ఇరాన్‌లో భూకంపం

టెహ్రాన్, నేటివఆధాత్రి:
ఇజ్రాయెల్, అమెరికా వైమానిక దాడులతో హడలెత్తిస్తున్న వేళ ఇరాన్‌ను భూకంపం కూడా వణికిస్తోంది. ఇరాన్‌లోని గెరాష్ ప్రాంతంలో కాసేపటి క్రితం 4.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. గెరాష్ సమీప ప్రాంతంలో భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్టు గుర్తించారు. ఈ భూకంపం వల్ల జరిగిన ఆస్తి నష్టం, ప్రాణ నష్టం గురించి వివరాలు బయటకు రాలేదు.
కాగా, మరోవైపు ఇరాన్‌పై అమెరికా దాడులు కొనసాగుతున్నాయి. టెహ్రాన్‌కు ఆగ్నేయంగా 800 కిలోమీటర్ల దూరంలో ఉన్న కెర్మాన్ వైమానిక స్థావరంపై జరిగిన దాడిలో కనీసం 13 మంది ఇరాన్ సైనికులు మరణించారని స్థానిక మీడియా వెల్లడించింది. మరోవైపు ఇరాన్ కూడా గల్ఫ్ దేశాల్లోని అమెరికా వైమానిక స్థావరాలపై క్షిపణి దాడులు చేస్తోంది.


# స్థిరంగా బంగారం ధరలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. ఇటీవలి కాలంలో కాస్త స్థిరంగా కొనసాగిన బంగారం, వెండి ధరలు ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఒక్కసారిగా పెరిగాయి. యుద్ధం కారణంగా మరింత భారీగా పెరిగే అవకాశముందని అంచనాలు వెలువడుతున్నాయి. మార్చి 3న మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,70,500 దగ్గర ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,56,290 దగ్గర ఉంది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,70,650కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,56,440కి చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా స్థిరంగా కొనసాగుతోంది. మూడు లక్షల రూపాయల మార్క్‌ను దాటేసింది.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు

హైదరాబాద్ , నేటిధాత్రి:
ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.
మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.
ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .

# లక్ష్మీనృసింహస్వామివారి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా మూసివేత



**మంగపేట, నేటిధాత్రి:** మంగపేట మండలం లోని శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామివారి ఆలయాన్ని చంద్ర గ్రహణం కారణంగా మంగళవారం ఉదయం మూసివేశారు. బుధవారం ఉదయం సంప్రదాయబద్ధంగా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఉదయం 8.30 నుండి భక్తులకు దర్శనం కల్పించబడునని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్. మహేష్ తెలిపారు.

# పలు కుటుంబాల ను పరామర్శించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్.



**చిట్యాల ,నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలం లోని నవాబ్ పేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కసిరెడ్డీ రమా మరియూ దుగ్యాల స్వప్న గార్ల కుటుంబాలనుమంగళవారం రోజున పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్తన్న,ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రవి కాంగ్రెస్ పార్టీనాయకులు సర్వ శరత్ కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణం సందర్భంగా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయం ముసివేత




**జహీరాబాద్, నేటిధాత్రి:** 2026 మార్చి 3న చంద్రగ్రహణం సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝురాసంగం గ్రామంలోని శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయాన్ని మూసి వేశారు. హొగ్రహణ సమయానికి ఆరు గంటల ముందు (సుమారుగా ఉదయం 9:00 నుండి సాయంత్రం 7:30 వరకు) ఆలయ తలుపులు మూసివేయబడతాయి మరియు శుద్ధి ఆచారాల తర్వాత మాత్రమే తెరవబడతాయి.

# గ్రహణం కారణంగా యాదగిరిగుట్ట ఆలయం మూసివేత



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని మూసివేసిన అధికారులు, అర్చకులు. రేపు ఉదయం 3 గంటలకు ఆలయమును తెరిచి సంక్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాల అనంతరము నిత్య కైంకర్యాలు ప్రారంభం. దేవుని దర్శనానికి వచ్చే స్థానికులు భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయానికి రావాలని అధికారులు తెలపడం జరిగింది.

# హైర్ బస్ డ్రైవర్స్ జీతభత్యాలపై కుదిరిన ఒప్పందం



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట హైర్ బస్ డ్రైవర్ నూతన జీతభత్యాల విషయంలో యజమానులు డ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు చేసుకున్న వేతనాల ఒప్పంద సమయం డిసెంబర్ 2025 తో ముగిసినందున నూతన ఒప్పందం చేసుకోవడానికి డ్రైవర్ యూనియన్ నాయకులు యాజమాన్యాలకు వేతనాల డిమాండ్ నోటీసు ఇవ్వగా మంగళవారం ఒప్పందం కుదిరినట్లు ప్రకటన విడుదల చేశారు.పల్లె వెలుగు డ్రైవర్ కు 15 రోజులకు వేతనం రూ.18,500 ,ఎక్స్ప్రెస్ డ్రైవర్ కు 15 రోజులకు వేతనం రూ. 20,500, టెంపరరీ డ్రైవర్ కు పల్లె వెలుగు బస్సుకు ఒక రోజుకు రూ.1250,ఎక్స్ప్రెస్ టెంపరరీ డ్రైవర్ కు ఒక్క రోజుకు రూ.1400 అలాగే దసరా పండుగ సందర్భంగా ఒక సంవత్సరం సీనియారిటి వున్న ప్రతి డ్రైవర్ కు బోనస్ గా రూ.2000 కు ఒప్పందం కుదిరింది.క్లీనర్ కు 30 రోజులకు వేతనం రూ. 4500 అంగికారం అయ్యింది.ఈ అగ్రిమెంట్ 01/01/2026 నుండి 31/12/2028 సంవత్సరం వరకు వర్తిస్తుంది.ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి ప్రస్తుత వేతనాలపైన 10 శాతం పెంచి ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నట్లు వరంగల్ జిల్లా ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిశెట్టి ప్రసాద్ తెలంగాణ హైర్ బస్ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దినేష్, రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితర ఓనర్లతో పాటు హైర్ బస్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందికొండ రాజు, ప్రధాన కార్యదర్శి కట్ల ప్రశాంత్, కోశాధికారి ఎరుకల రాజు, సోడ రంజిత్ కుమార్, రంజిత్, ప్రకాష్, శ్రీకాంత్, శ్రావణ్ తదితరు డ్రైవర్లు పాల్గొన్నారు.

# 4,5తేదీలలో కోడవటంచలక్ష్మి నరసింహాస్వామి మహా జాతర.

**చిట్యాల, నేటిధాత్రి:** రేగొండ మండలంలోని శ్రీ కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామిలి దర్శనానికి వచ్చే భక్తుల కు స్వాగతం - సుస్వాగతంలి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ,మహిళా కార్యకర్తలు యూత్ నాయకులు, అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు , ప్రజలు ఈనెల 4 ,5 తేదీలలోలి జరిగే మహా జాతరకు విద్యార్థిని విద్యార్థులు విచ్చేసి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి భూపాలపల్లఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేసిన ఆలయ అభివృద్ధిని తిలకించి దైవ దర్శనం చేసుకోవాలని ఆ దేవుడి ఆశీస్సులు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఆర్థిక అభివృద్ధి గొడవటంచ ఆలయ కమిటీ డైరెక్టర్ మరియు చెందాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అన్నారు.



# బీసీల కోసం అట్రాసిటీ నిరోధక చట్టం తేవాలి

▶▶కులాన్ని బట్టి న్యాయం మారుతుందా... ▶▶వేముల మహేందర్ గౌడ్... ▶▶ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీ రక్షణ చట్టం బిల్లు ప్రవేశపెట్టాలి



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు బీసీ అట్రాసిటీ నిరోధక చట్టాన్ని తేవాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రెడ్డి ప్రభుత్వం బీసీలు, దళిత కుటుంబాలపై దాడి చేసిన వారిని, హత్య కేసుల్లో దోషులైన తమ రెడ్డి కులస్తులను రక్షిస్తుందని ఆయన ఆరోపించారు. మంగళవారం మహేందర్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ స్పందన కులాన్ని బట్టి మారుతోందనే భావన బలపడుతోందన్నారు. రెడ్డి వర్గానికి చెందిన ఆడబిడ్డకు అన్యాయం జరిగితే 24 గంటల్లో ఎన్ కౌంటర్ చేసి వెంటనే న్యాయం చేశారని, కానీ బీసీలకు న్యాయం కావాలంటే మాత్రం ధర్నాలు, పోరాటాలు చేయాలా? అని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. కుమ్మెర ఘటనలో నిందితులపై వెంటనే చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర యంత్రాంగం మావోయిస్టు గణపతి లాంటి వ్యక్తుల ఆచూకీ తెలుసుకుంటుంది కానీ..బీసీ బిడ్డను చంపిన ఘటనలో నిందితులైన రెడ్ల ఆచూకీ తెలియదనడం శోచనీయమన్నారు. రాబోయే రోజుల్లో బీసీల రక్షణ కోసం అట్రాసిటీ నిరోధక ప్రత్యేక చట్టం అవసరమన్నారు. కుమ్మెర ఘటనలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకురావాలని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీల సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రేవంత్ రెడ్డిని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీసీలపై జరుగుతున్న అన్యాయాలను ప్రధాన మీడియా ప్రాధాన్యంగా చూపడం లేదని విమర్శించారు. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక హక్కులకు సంబంధించి ఖచ్చితమైన డేటా అవసరమని పేర్కొంటూ..ప్రభుత్వం వెంటనే కులగణన లెక్కలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీలపై అగ్రకులాల దాడులు, హత్యలు, అత్యాచారాలు అధికమవుతున్నాయని, అందులో భాగంగానే కుమ్మెర ఘటన జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీల అట్రాసిటీ నిరోధక చట్టం తేవాలని, బీసీల రక్షణ కోసం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. కుమ్మెర ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. దాడి జరిగి పది రోజులు గడిచినప్పటికీ ఇంతవరకు నిందితులను అరెస్టు చేయకపోవడం దారుణమన్నారు. దోషులకు చట్టపరంగా శిక్షలు పడాలంటే..తక్షణమే రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో దూషించి దాడులు చేయడం, అత్యాచారాలు, హత్యలు ఎదుర్కోవడానికి బీసీ సమాజమంతా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. బీసీలను అగ్రకులాలు బహిష్కరిస్తే..బీసీలంతా ఏకమై అగ్రకులాలకు ఓటు వేయకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బీసీల నేతృత్వంలో బహుజన రాజకీయాలు మేలుకుంటే తప్ప..మార్పు రాదన్నారు.

# అక్కన్నపేట ఎక్స్ప్రెస్ వరం ఎంపీ రఘునందన్ చేరువతో పట్టాలెక్కుతున్న ప్రజల ఆశలు..





**రామాయంపేట, నేటిధాత్రి:** రైల్వే గడియారం మోగితే అభివృద్ధి చక్రం తిరుగుతుందనే నమ్మకాన్ని మరొకసారి నిజం చేస్తూ, మెదక్ ప్రజల ఆశలను పట్టాలెక్కించే దిశగా కీలక అడుగు పడింది. పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే అభివృద్ధి పనులపై సమగ్ర చర్చలతో పాటు అక్కన్నపేట రైల్వే స్టేషన్‌కు ప్రతిష్ఠాత్మక ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల కోసం గళమెత్తిన మెదక్ ఎంపీ అడుగు ఇప్పుడు ప్రాంత ప్రజల్లో ఆశాజ్యోతి నింపుతోంది.ఈరోజు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాధవనేని రఘునందన్ రావు, పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని అక్కన్నపేట రైల్వే స్టేషన్ వద్ద అజంతా ఎక్స్‌ప్రెస్ మరియు రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలని ప్రత్యేక విజ్ఞప్తి చేశారు.అక్కన్నపేట, రామాయంపేట ప్రాంతాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ డిమాండ్‌పై ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకోవడం విశేషం. స్థానిక విద్యార్థులు, ఉద్యోగార్థులు, వ్యాపారవేత్తలు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను జీఎం దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడం ఆయన ప్రజా నిబద్ధతకు నిదర్శనం అని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి."మా ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారికి మా ప్రజల పక్షాన, అక్కన్నపేట మరియు రామాయంపేట ప్రజల తరఫున హృదయపూర్వక అభినందనలు. అతి త్వరలో అజంతా, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైళ్లు అక్కన్నపేటలో ఆగే రోజు దూరంలో లేదు. జీఎంను స్వయంగా కలిసి విజ్ఞప్తి చేయడం ఆయన పనితనానికి నిదర్శనం. మేము ఎప్పటికీ వారికి రుణపడి ఉంటాం" అని రాగి రాములు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మెదక్ జిల్లా పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలను పట్టాలెక్కించాలనే సంకల్పంతో ముందడుగు వేసిన ఎంపీ చొరవతో అక్కన్నపేట రైల్వే స్టేషన్ కొత్త ఉత్సాహాన్ని అందుకోబోతోందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. రైలు హారన్ శబ్దం కేవలం ప్రయాణానికి కాదు, ప్రాంత అభివృద్ధికి సంకేతమవ్వాలని మెదక్ ప్రజలు హృదయపూర్వకంగా కోరుకుంటున్నారు.



# విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా భాషా నైపుణ్యాలు పెరుగుతాయి

ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది




**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మార్చ్ 03: విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా వారి తెలుగు, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయని డి.ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది అన్నారు. సోమవారం హోతి-కె బాలికల గురుకులంలో గత నెల 24 న మాజీ మంత్రివర్యులు జె గీత రెడ్డి తల్లి ఈశ్వరి బాయి వర్ధంతి సందర్బంగా పాఠశాల విద్యార్థులకు "మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి" అనె శీర్షిక పై వ్యాస రచన పోటీలు నిర్వహించి,గెలిపొందిన విద్యార్థులకు నిఘంటువులను ప్రదానం చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు నిఘంటువుల చదవడం ద్వారా వారి భాషా పరిజ్ఞానాన్ని పెంపొందడానికి ఉపయోగ పడతాయని, విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా వారి తెలుగు మరియు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయన్నారు.క్లిష్టమైన పదాలకు అర్థాలు తెలుసుకోవడానికి ఉపాధ్యాయులపై ఆధారపడకుండా, విద్యార్థులు సొంతంగా నేర్చుకునే అలవాటు పెరుగడమే కాకుండా డిక్షనరీలను క్రమం తప్పకుండా వాడటం వల్ల విద్యార్థుల పదజాలం గణనీయంగా మెరుగుపడుతుందని అన్నారు. విద్యార్థులు మహనీయులైన భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అంతటి ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు శ్రీనివాస్, చెందు కుమార్, గురుకులం మాథ్స్ ఉపన్యాసకులు నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ కల్చర్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. హోలీ పర్వదినం సందర్భంగా పట్టణంలోని పలువురు ప్రముఖులను కలుస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ వేడుకల్లో హిందూ ముస్లింల మధ్య స్నేహభావాన్ని పెంచేందుకు. ముస్లిం సోదరులతో కలిసి హోలీ ఆడారు. ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, ఫ్రెండ్స్ కల్చర్ అసోసియేషన్ అధ్యక్షుడు బిట్లుగు కార్తిక్, సభ్యులు కమటం భరత్, అల్లకట్టు సత్యనారయణ,చిట్యాల అరుణ్, సోగాల అంజి, వాల్గోట్ నరేష్, కట్ట లక్ష్మణ్, బోలుమల్ల సుమన్, కోట రాజేందర్, సొగల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో పూర్వ విద్యార్థులు 1992-93 పదో తరగతి పూర్వ విద్యార్థుల హోలీ సంబరాలు



**మెట్‌పల్లి, నేటిధాత్రి:** మెట్‌పల్లి లో పదవ తరగతి ( 1992-93 ) పూర్వ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పదవ తరగతి (1992-93) బ్యాచ్ వారు తమ సన్నిహితులకు ఒకరినొకరు రంగులను చల్లుకుని ఆనందంలో మునిగితేలారు. ఆత్మీయ మిత్రులతో హోలీ పండుగ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో ఒకరినొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అత్యంతం హోలీ వేడుకతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అత్మీయ మిత్రులు, పూర్వ విద్యార్థులు మహమ్మద్ అజీమ్, సుధాకర్, సంతోష్, , వెంకటేష్, బద్రి వేణు భుమేశ్వర్, మహేష్ సత్యనారాయణ, వేణుగోపాల్, అన్నం నాగరాజ్, ప్రవీణ్, ప్రసాద్, అలీ తదితరులు పాల్గొన్నారు.

# కానుగ బాలరాజ్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు





**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** ఈ రోజు యాదగిరిగుట్ట మాజీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలకుంట్ల శేఖర్ గౌడ్ యాదగిరిగుట్ట మాజీ యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు గుండ్లపల్లి కరణ్ గౌడ్ కార్యదర్శి ములుగు నరసింహ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# పౌర్ణమి చంద్రగ్రహణం సందర్భంగా ప్రత్యేక గంగాపూర్ ఆలయాన్ని దర్శించుకున్న భక్తులు

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం నివాసితులు కర్ణాటకలోని ప్రసిద్ధ గంగాపూర్ దత్తాత్రేయ ఆలయాన్ని సందర్శించి పౌర్ణమి చంద్రగ్రహణం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు మరియు ఆచారాలు నిర్వహించారు.హోవారు గ్రహణ సమయంలో ఉదయం దర్శనం కోసం బయలుదేరి, నిర్దిష్ట ఆలయ సమయాలు (అన్నప్రసాదం/దర్శనం) గురించి అడిగి తెలుసుకున్నారు.హోఈ కార్యక్రమంలో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ప్రత్యేక పూజారి హరి మహరాజ్, గాండ్ల రుద్రప్ప, శీను పటేల్, సునీల్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# కొమ్మాల జాతర రద్దీ దృశ్యా వాహనాల దారి మళ్లింపు

## గీసుకొండ సీఐ విశ్వేశ్వర్




**నర్సంపేట, నేటిధాత్రి:** బుధవారం జరగబోయే కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారీపై ప్రయాణించవలసిన వాహనాలను మంగళవారం సాయంత్రం 4 గం నుండి 4 వ తేదీ బుధవారం రాత్రి వరకు దారి మళ్లించడం జరుగుతుందని గీసుకొండ సీఐ విశ్వేశ్వర్ తెలిపారు.వరంగల్ నుండి నర్సంపేట వెళ్లవలసిన వాహనాలు మచ్చాపూర్, పల్లారిగూడ, మొండ్రాయి, కొత్తపల్లి, ఉప్పరపల్లి,కోనాపురం,చెన్నారావుపేట గ్రామాల మీదుగా నర్సంపేటకు వెళ్లవలసి ఉంటుందన్నారు.అలాగే నర్సంపేట నుండి వరంగల్ వైపు వచ్చే వాహనాలు గిర్నిబావి, నాచినపల్లి,లక్ష్మీపురం,ఎల్కుర్తి,మచ్చాపూర్ మీదుగా వరంగల్ కు చేరుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కొమ్మాల జాతర బండ్లు తిరిగే కార్యక్రమం రద్దీ దృశ్యా ఎవరికీ ఎటువంటి ఆటంకం కలుగకుండా ప్రయాణం చేయాలని సీఐ విశ్వేశ్వర్ కోరారు.

# జర్నలిస్టులు ఘనంగా హోలీ సంబరాలు



## సహజసిద్ధమైన రంగులతో స్నేహ సంబంధాలు

**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండల కేంద్రం లోని జర్న లిస్టులందరూ ఘనంగా హోలీ సంబరాలు జరుపుకున్నారు. జర్నలిస్ట లు హోలీ సంబరాలను సహజ సిద్ధమైన రంగులతో ఆత్మీయతలతో జరుపుకు న్నారు. జర్నలిస్టులందరూ కలిసిమెలిసి ఆలోచనలతో ముందుకు సాగుతూ విభిన్న రంగులతో ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుతూ పలికారు ఈ కార్యక్రమంలో మండలంలోనీ వర్కింగ్ జర్నలిస్టులు జిల్లా సీనియర్ జర్నలిస్ట్ గన్ను సంతోష్ కుమార్ . దుంపల మహేందర్ రెడ్డి ( వెలుగు) ,అధ్యక్షులుగా సామల సూర్య ప్రకాష్ ( నమస్తే తెలంగాణ), ఉపాధ్యక్షులుగా మాలో తుదేవ్ సింగ్ ( దిశ), నరసయ్య ( నవతెలంగాణ) ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీధర్ ( ఆంధ్రప్రభ), సహాయ కార్యదర్శిగా కొమ్ముల సతీష్ కుమార్( వార్త), కోశాధికారిగా మంత్రి రమేష్ బాబు (రాజు ) ( సూర్య), ప్రచార కార్యదర్శిగా చూడు రవీందర్ ( తెలుగు ప్రభ), సలహాదారులుగా మంత్రి వెంకటేశ్వర్లు( సాక్షి), బాసని నాగభూషణం ( వరంగల్ వాయిస్ ), తుడుం క్రాంతి కుమార్ ( న్యూస్ 10), కొత్తపల్లి నవీన్ కుమార్ ( ఆంధ్రజ్యోతి), కార్యవర్గ సభ్యులుగా మునుకుంట్ల వేణు( ఈనాడు), బత్తుల కార్తీక్ ( ప్రజా దర్బార్ ), మామిడి ప్రమోద్ కుమార్ ( వేద ), బాసని మల్లికార్జున్ ( నేటి ధాత్రి),రాజేందర్ (ప్రజా జ్యోతి) బిఎల్ఎన్ బాసని బాలకృష్ణ, ఎండి అబ్దుల్ (జనం కోసం జర్నలిజం) జర్నలిస్టు అందరు శుభా కాంక్షలు తెలిపారు.

# కోడెం కట్టమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా అన్నదానం

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణానికి చెందిన కోడెం కట్టమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా సంజీవని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కోడెం కనకయ్య సతీమణి కట్టమ్మ వర్ధంతి సందర్భంగా ద్వితీయ కుమారుడు కోడం సారంగపాణి సునీత దంపతులు సంజీవిని ఆశ్రమంలో ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్,ఆశ్రమం బాధ్యులు డాక్టర్ అర్షనపెల్లి మోహన్ రావు ఆశ్రమ సిబ్బంది, ఆశ్రమం విద్యార్థులు పాల్గొన్నారు.




# కర్ణాటక బస్సు ప్రమాదం ప్రయాణికులకు గాయాలు

**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో మంగళవారం తెల్లవారు జామున కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. హైదరాబాదు నుంచి గుల్బర్గాకు వెళుతున్న ఈ బస్సు, ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో బస్సులో ఉన్న ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.



# తెలంగాణలో రానున్న 4 రోజులు జాగ్రత్త



**మంచిర్యాల, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్ర పెరుగుతోంది.రానున్న నాలుగు రోజులు ఉష్ణోగ్రత 2-3 డిగ్రీలు పెరుగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఆదిలాబాద్, కొత్తగూడెం,భూపాలపల్లి, గద్వాల, ఆసిఫాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల,ములుగు,నాగర్ కర్నూల్,నారాయణ్ పేట,నిర్మల్,నిజామాబాద్ జిల్లాల్లో 36లీజ నుంచి 40లీజ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

# బైక్, కారు ఢీ.. యువకుడు మృతి



**రెబ్బెన, నేటిధాత్రి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రెబ్బెన మండలంలో బైక్, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో శ్రీకాంత్(32) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్నేహితులతో కలిసి రంగులు ఆడుకున్నాక, స్నానం కోసం వాగుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పండుగ వేళ ఈ ఘటన జరగడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు

## బిజెపి నాయకుడు పాలింకర్ సంతోష్

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్,హిందూ పండుగలో అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే పండుగ హోలీ. కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రంగులు చల్లుకుంటూ జరుపుకునే ఈ పండగ స్నేహానికి సమా నత్వానికి ప్రతీక. ఈ ఏడాది మార్చి 4వ తేదీన జరుపుకోనున్న ఈ హోలీ కేవలం రంగుల ఆట మాత్రమే కాదు. దీని వెనక గొప్ప పురాణ చరిత్ర సామాజిక ప్రాముఖ్యత వసంత కాలపు ఆహ్వానం దాగి ఉన్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ వేడుకను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తారు. హోలీ చరిత్ర విశిష్టత : హిందూ క్యాలెండర్ ప్రకారం.. పాల్గొన మాసంలోని పౌర్ణమ రోజున హోలీ పండుగలు జరుపుకుంటారు. చలి కాలం ముగిసిన, వేసవి కాలం ప్రారంభమయ్యే వసంత కాలంలో ప్రకృతి కొత్త చేగులతో కళకళలాడు తున్నప్పుడు ఈ రంగుల పండుగ వస్తుంది. హోలీ జరుపుకోవడానికి ప్రధాన కారణం భక్త ప్రహ్లాదుని కథ. హిరణ్య కాశివుడు అని రాక్షస రాజు తన కుమారుడైన ప్రహ్లాదుడు విష్ణు మూర్తిని పూజించడం సహించలేక పోతాడు. ప్రహలదుడిని చంపడానికి అనేక ప్రయత్నాలు చేసి విఫల మైన తర్వాత.. తన సోదరి హోలీక లి సహాయం కోరుతాడు. హోలికకు అగ్నిలో కాలకుండా ఉండే వరం ఉ ంటుంది. ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకొని మంటల్లో దూకుతుంది. కానీ.. విష్ణు మాయ వల్ల దైవచింతనంలో ఉన్న ప్రహల్లాదుడు సురక్షితంగా బయటపడతాడు. రాక్షస గుణశీ ఉన్న హోలీ మంటల్లో కాలిపోతుంది. ఈ విధంగా చెడుపై మంచి గెలిచిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ లి హోళిక దహనం చేస్తారు. దీనికి మనం కాముని పున్నమ్ అని అంటాము అని బిజెపి నాయకుడు పాలెం కార్ సంతోష్ అన్నారు.



# ఆటో బోల్తా పడి యువకుడు మృతి



**నడికూడ,నేటిధాత్రి:** కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన భోయిని తిరుపతి తండ్రి శంకరయ్య, వయస్సు 38 సం అను అతను ఆటో నడుపుతూ జీవిస్తాడు. నిన్నటి రోజు అనగా తేదీ 02.03.2026 రోజున మధ్యాహ్నం ఆటో యూనియన్ సభ్యులతో కలిసి నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ సమ్మక్క సారక్క గద్దెల వద్దకు విందుకు వచ్చినారు. తిరిగి తిరుపతి తన యొక్క ట్రా 15 ఔ 2410 నెంబర్ గల ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా నడికూడ మండలంలోని కౌకొండ గ్రామ శివారులోని గుట్టల వద్ద ప్రమాదవశాత్తు బోల్తా పడి తీవ్ర గాయాలతో మృతి చెందినాడు.మృతుని తల్లి అయిన బోయిని జానకి భర్త శంకరయ్య ఫిర్యాదు మేరకు దామెర ఎస్ఐ అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ప్రవీణ్ యాదవ్ ఏకగ్రీవం.



## అభినందించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి.

**జడ్చర్ల, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల ఉప సర్పంచుల సంఘం నూతన కమిటీని జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో మంగళవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా మోతీ ఘనపూర్ గ్రామ ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా.. కేతావత్ జగన్ నాయక్, జ్యోతి నమ్య నాయక్, చందర్, మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, సత్యనారాయణ రెడ్డి, కోశాధికారిగా గీత శ్రీకాంత్ నాయక్, కార్యదర్శులుగా ఇస్లావత్ చందర్, కేతావత్ రవి తదితరులను ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్ల సమస్యల పరిష్కారం కోసం, వారి ఐక్యత వర్ధిల్లేందుకు ఈ సంఘం కీలక పాత్ర పోషిస్తుందని ప్రవీణ్ యాదవ్ తెలిపారు. నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రంగులతో కలకలలాడిన పరకాల



## కులమత బేధాలు లేకుండా హోలీ జరుపుకున్న ప్రజలు

**పరకాల,నేటిధాత్రి:** రంగుల పండుగ హోలీ సందర్భంగా పరకాల పట్టణమంత రంగుల కాంతులతో కళకళలాడింది.కులమత బేధాలు అనేవి లేకుండా జనమంతా ఒక్కటై పండగను సంతోషంగా జరుపుకున్నారు.తెల్లవారుజాము నుంచే యువత,చిన్నారులు రంగులతో వీధుల్లో సందడి చేశారు.పట్టణంలోని ప్రధాన వీధులు,కాలనీలు రంగుల మయం అయ్యాయి.చిన్నపిల్లలు పిచికారీలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందం పంచుకున్నారు.మహిళలు గుంపులుగా చేరి పిల్లలతో కలసి హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, శ్రేణులు ప్రజలతో కలసి రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. హోలీ పండుగ సోదరభావానికి ప్రతీకగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.పట్టణంలోని స్థానిక శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో హోలిని ఆనందంగా జరుపుకొని దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.యువత విధులలో స్నేహితులతో కలిసి సెల్ఫీలు తీసుకుంటూ ఉత్సాహంగా కనిపించారు.నీటి బెలూన్లు, రంగు పొడులతో వీధులు కాంతులీనాయి.కొంతమంది సాంప్రదాయ పద్ధతిలో సహజ రంగులతో హోలీ జరుపుకున్నారు.పట్టణ వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ముఖ్య కూడళ్ల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు.పండుగ సందర్భంగా పట్టణంలో ఐక్యతా భావం మరింత బలపడింది.కుల,మత భేదాలు లేకుండా అందరూ ఒకటై సంబరాలు జరుపుకోవడం విశేషమని చెప్పుకోవచ్చు ఈసారి హోలీ సంబరాలు గత సంవత్సరాల కంటే మరింత ఉత్సాహంగా జరిగాయని చెప్పవచ్చు మొత్తంగా పరకాల పట్టణం హోలీ రంగుల్లో మునిగిపోయి ఆనందోత్సాహాలతో మార్మోగింది మధ్యాహ్నం వరకు హోలీ ఉత్సాహం కొనసాగింది.అనంతరం ప్రజలు తమ ఇళ్లకు చేరుకుని కుటుంబ సభ్యులతో కలిసి పండుగను సంతోషంగా జరుపుకున్నారు.



# బాల్క సుమన్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు

## నేడు ఆదిలాబాద్ జిల్లా జైలు నుండి విడుదల కానున్న బాల్క సుమన్

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా గొడవకు కారణమంటూ బాల్క సుమన్ ను అరెస్టు చేసిన కేసులో బెయిల్ మంజూరు చేస్తు హై కోర్టు తీర్పును ఇచ్చింది. మున్సిపాలిటీ పీఠం కోసం జరిగిన ఘర్షణలో బాల్క సుమన్ హస్తం ఉందంటూ పోలీసులు అరెస్టు చేసి మంచిర్యాల కోర్టుకు హాజరపరిచారు. ఈ నేపథ్యంలో గత నెల 18న కోర్టు ఆయనను రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో బాల్క సుమన్ అరెస్ట్ అక్రమమని సుప్రీంకోర్టు ఇచ్చిన విధివిధానాలు కనీసం పాటించకుండా ఆయనను అరెస్టు చేశారని సుమన్ తరపు లాయర్లు వాదిస్తూ వచ్చారు. మరోవైపు పోలీసులు సైతం ఆయనను తమ కస్టడికి అప్పగించాలని మంచిర్యాల కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వాదోపవాదనలు జరిగిన అనంతరం బాల్క సుమన్ కు మంచిర్యాల జిల్లా జడ్జి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు.రూ.25,000 విలువ గల ఎగ్జిక్యూటివ్ బాండ్తో పాటు, ఒక్కొక్కరికి ఇద్దరు షూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.ఎఫ్ ఐ ఆర్ లో అక్యూజ్డ్ గా ఉన్న 1, 2, 4, 8 లు ప్రతి ఆదివారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల మధ్య ఎస్ హెచ్ ఓ ముందు హాజరై సంతకం చేయాలని షరతు విధించారు. ఈ నిబంధన మూడు నెలల పాటు లేదా ఛార్జ్ షీట్ దాఖలు చేసే వరకు అమల్లో ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది.



# అత్యంత వైభవంగా ప్రెస్ క్లబ్ హోలీ వేడుకలు.



**హన్మకొండ, నేటిధాత్రి:** మంగళవారం మార్చ్ 3 వరంగల్ ప్రెస్ క్లబ్ గత34 సంవత్సరాలుగా1992 నుండి నిర్వహిస్తున్న హోళి వసంత కేళి రంగుల మహోత్సాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది.దేశంలో ఏ ప్రెస్ క్లబ్ నిర్వహించని ఈ వేడుకలను కేవలం వరంగల్ ప్రెస్ క్లబ్ మాత్రవే నిర్వహించడం గొప్ప విశేషం..నాడు ప్రెస్ క్లబ్ పెద్దలు అటు అధికారుల ఇటు ప్రజా ప్రతినిధుల మధ్య పరిచయమే వారధిగా చిన్న పెద్ద జర్నలిస్టు అనే తేడా లేకుండా ఈ కార్యక్రమానికి నాంది పలికింది....అదే సాంప్రదాయం కొనసాగిస్తూ ప్రస్తుత నిర్వహక మండలి మంగళవారంనాడు హోలీ పండుగ వేల యూనియన్లకు అతీతంగా భాగస్వామ్యం అయ్యి సప్తవర్ణ రంగుల కలయిక ఇంద్రధనస్సును తలపింపచేసింది...డిజె సౌండు మధ్య ఉదయమే కలం కార్మికమిత్రులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుతూ హోలీ వేడుక నిర్వహించారు..అనంతరం అల్పాహార కార్యక్రమం అనంతరం రేన్ డాన్స్ కార్యక్రమంలో ప్రతి జర్నలిస్టు అత్యంత వైభవంగా తమ న్రుత్య శైలిని చాటారు..జర్నలిస్టు సోదరుల పిల్లలు మనలో మమేకమైనారు.ఈ కార్యక్రమంలో పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్షుల పి.వి.మదన్ మోహన్,ప్రధాన కార్యదర్శి సదయ్య,కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు గోకరపు శ్యామ్, బోడిగ శ్రీనివాస్, కోడిపెల్లి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ లు పెద్దపల్లి వరప్రసాద్, సంపేట సుధాకర్, వలిశెట్టి సుధాకర్, పొడి శెట్టి విష్ణువర్ధన్, సీనియర్ సభ్యులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, వీర గొని హరీష్, జనగాని ఆంజనేయులు, దొమ్మటి శ్రీకాంత్, నన్నపనేని భరత్,మురళి హరి,శ్యాం,విష్ణు, షఫీ,వంశీ,క్రిష్ణ,బుచ్చి రెడ్డి,కిషన్, రోజనాల సీను,రవీందర్ రెడ్డి, హరీష్,వెంకన్న,భాస్కర్,ప్రముఖులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌కు కొత్తగా ఎన్నికైన బిఆర్ఎస్ కౌన్సిలర్ల సమావేశం



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు పార్టీ నుంచి కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లతో బిఆర్ఎస్ శాసనసభ సభ్యుడు కె. మాణిక్ రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "మీ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ పదవి కేవలం ఒక పదవి కాదు, ప్రజల నమ్మకానికి చిహ్నం. ఈ నమ్మకాన్ని కొనసాగిస్తూ మీరు మీ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తారని మరియు ప్రజలకు సేవ చేయడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని నేను ఆశిస్తున్నాను."

# బీసీల ఐక్యతను చాటుదాం..




**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్...**

**తిరుపతి, నేటిధాత్రి:** ఉమ్మడి జిల్లాలలోని బీసీలను కలుపుకొని,బీసీ కులాల అన్నిటిని ఏకతాటిపైకి తీసుకురావడానికి జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో "హలో బిసి చలో తిరుపతి"కార్యక్రమం తిరుచానూర్ రోడ్డు లోని తాజ్ హోటల్ ప్రక్కన ట్వింకిల్ హోం స్టే వద్ద మీటింగ్ హాలు నందు నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్ మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. ఈ కార్యక్రమం వై నాగేశ్వరరావు యాదవ్ అధ్యక్షతన ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2:30 వరకు జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు ఆర్ కృష్ణయ్య,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రూకాలమ్మ, హాజరుకానున్నారని పేర్కొన్నారు. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేయడం జరిగిందని,రాజకీయపరంగా కొన్ని హక్కులు,సంస్కరణలు వచ్చాయని అన్నారు. జనాభా ప్రతిపదికన స్థానిక ఎన్నికలకు ముందు కులగణన చేసిన తర్వాత రాజకీయంగా సీట్లు కేటాయించాలని కోరారు. మహిళా బిల్లు,బీసీ ఉద్యోగులకు రాజకీయ రిజర్వేషన్లు,బీసీ రక్షణ చట్టం, వంటి కార్యక్రమాలకు గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ కి ప్రతేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చాలని,లేని పక్షంలో గ్రామస్థాయి నుండి ఢిల్లీ స్థాయి వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ జిల్లాల విభజన తర్వాత బీసీ కులాలు విడిపోయాయని,వారందరిని ఏకతాటిపైకి తీసుకురావడానికి,ఆర్థికంగా రాజకీయంగా తోడ్పాటును అందించడానికి,అలోబిసి చలో తిరుపతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరవుతారని,బిసి కులాలు,మహిళలు, విద్యార్థులు,అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం,జిల్లా అధ్యక్షులు అమర్నాథ్,రమణ రాజు తదితరులు పాల్గొన్నారు...

# అంగన్‌వాడీలపై దమనకాండ

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ అంగన్‌వాడీలు**

**అక్రమ అరెస్టులను ఖండించిన పది లెఫ్ట పార్టీలు**

**విజయవాడ, నేటిధాత్రి:** వేతనాలు పెంచాలని కోరుతూ . శాంతియుతంగా విజయవాడలో ధర్నా చేస్తున్న అంగన్వాడీల పై ధమనకాండను ఖండిస్తూ?. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనాగ్రహ జ్వాలలు వెల్లువెత్తాయి. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను అమలు చేయాలంటే అక్రమ అరెస్టులు చేస్తారా అంటూ అంగన్వాడీలు మండిపడ్డారు. వేతనాలు పెంచకుండా ప్రభుత్వం అంగన్వాడీల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిన్న ఉదయం నుండి 30 గంటల ధర్నా చేస్తున్న వేలాది మంది అంగన్వాడీలు నిద్రిస్తుండగా మంగళవారం తెల్లవారుజామున ధర్నా చౌక్ లో వారిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి. అరెస్ట్ చేసిన అంగన్వాడీలను, వారి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశాయి. దీనికి సంబంధించి మంగళవారం వామపక్షాలు ఓ ప్రకటనను విడుదల చేశాయి. నిద్రపోతున్న అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల మగ పోలీసులు అమానుషంగా వ్యవహరించారని, పిన్నులతో గుచ్చారనీ, మహిళలపైన తాళ్ళువేసి, ముసుగు గుడ్డ కప్పి బలవంతంగా వ్యాన్‌లలో కుక్కారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అంగన్వాడీల బ్యాగులు, సెల్‌ఫోన్‌లు తీసుకోనీయలేదు అని చెప్పారు. అంగన్‌వాడీ రాష్ట్ర నాయకులు బి.బేబిరాణి, కె.సుబ్బరావమ్మతో సహా ఆయా సంఘాలకు చెందిన సుమారు వెయ్యి మందిని అక్రమంగా అరెస్టు చేశారని తెలిపారు. అరెస్టయిన వారిని సుమారు 100 కిలోమీటర్ల దూరంలో పల్నాడు, ఏలూరు, నూజివీడు జిల్లాలోని నర్సారావుపేట, సత్తెనపల్లి, చాట్రాయి, బుట్టాయిగూడెం వగైరా సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లారని అన్నారు. ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకూ కాలకృత్యాలు తీర్చుకోనీయకుండా, వ్యాన్‌ల నుండి దింపకుండా అంగన్వాడీలను తిప్పారని చెప్పారు. మగ పోలీసులు దారుణంగా మహిళల పట్ల ఈ విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని, ఇది నూటికి నూరుపాళ్లు మానవహక్కుల ఉల్లంఘనే అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు ఆందోళన చేసిన సందర్భంగా ఆనాటి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల ఉద్యమానికి మద్దతు ప్రకటించి, జీతాలు పెంచి న్యాయం చేస్తామని టిడిపి వాగ్దానం చేసింది? కానీ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం మాత్రం మాట తప్పి సమస్యలు పరిష్కరించకపోగా ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని, దీన్ని వామపక్ష పార్టీలు తీవ్రంగా నిరసిస్తున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల తదితర డిమాండ్లను పరిష్కరించాలని పది వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

# మూసీ ఆక్రమణలపై ద్వంద్వ వైఖరి

**పేదల ఇళ్ల కూల్చివేతలేనా... భారీ వెంచర్లకు మన్నింపు ఎందుకు?**

**నర్సింగిలో మూసీ నది ఆక్రమణపై తెలంగాణ జాగృతి ఆందోళన**

**గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో మధ్య తరగతి కుటుంబాలకు ఇబ్బందులు**

**ఖమ్మం, కుత్బుల్లాపూర్ ఘటనలను ఉదాహరణగా ప్రస్తావన**

**"న్యాయం అందరికీ ఒకే విధంగా ఉండాలి" -- కల్వకుంట్ల కవిత**






**హైదరాబాద్, నేటిధాత్రి:** మూసీ నది పరిరక్షణ పేరుతో పేదల ఇళ్లను కూల్చేస్తూ, భారీ రియల్ ఎస్టేట్ నిర్మాణాలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నర్సింగిలో స్థానికులతో కలిసి ఆందోళన చేపట్టారు. మూసీ నదిని ఆక్రమించి నిర్మిస్తున్న భారీ అంతస్తుల వెంచర్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. "పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడిపే హైడ్రాకు ఇక్కడి నిర్మాణాలు కనిపించవా?" అంటూ ప్రశ్నించారు. ఇతర ప్రాంతాల ప్రస్తావన కుత్బుల్లాపూర్, ఖమ్మం వెలుగుమట్లలో పేదల ఇళ్లను కూల్చివేశారని, మూసీ పరివాహక ప్రాంతంలోనూ అనేక ఇళ్లను తొలగించారని తెలిపారు. కానీ నర్సింగిలో నిర్మాణంలో ఉన్న ఈ భారీ భవనంపై మాత్రం చర్యలు లేకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. వెలుగుమట్లలో 600 మంది పేదల ఇళ్లు కూల్చివేశారని, త్వరలో అక్కడికి వెళ్లి బాధితులను పరామర్శిస్తామని వెల్లడించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుపై ఆందోళన గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో నగరంలోని మధు రిడ్జ్ అపార్ట్‌మెంట్ వాసులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. దాదాపు 20 ఏళ్ల క్రితం నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో మధ్య తరగతి కుటుంబాలు కష్టపడి కొనుగోలు చేసిన ఫ్లాట్లను ఇప్పుడు వివాదాల్లోకి లాగడం అన్యాయమన్నారు ప్రభుత్వంపై విమర్శలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆరు నెలలు పనులు ఆపి, తరువాత మళ్లీ అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. "మాకు ప్రైవేట్ వ్యక్తులతో పంచాయితీ లేదు... ప్రభుత్వంతోనే మా పోరాటం" అని స్పష్టం చేశారు. న్యాయం అందరికీ సమానంగా ఉండాలన్నదే తమ డిమాండ్ అని పేర్కొన్నారు. మూసీ నదిని, తెలంగాణ వనరులను పరిరక్షించడంలో వెనుకడుగు వేయబోమని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమంలో జాగృతి నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.

# అసదుద్దీన్ ఒవైసీ,ని కలిసిన కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్




**మహమ్మద్ రఫీ**

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ కౌన్సిల్ యొక్క వార్డ్ నంబర్ 14 నుండి కొత్తగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్ ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాద్-ఎ-ముస్లిమీన్ అధ్యక్షుడు హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీతో సమావేశమయ్యారు. మజ్లిస్-ఎ-ఇత్తెహాద్-ఎ-ముస్లిమీన్ మొహమ్మద్ రఫీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆల్ ఇండియా మజ్లిస్ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీతో సమావేశమైంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జహీరాబాద్ వార్డు నంబర్ 14 నుండి పోటీ చేసే అవకాశం ఇచ్చినందుకు ఆయన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల వివరణాత్మక పరిస్థితిని ఆయనకు తెలియజేశారు. అంతకుముందు, జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ టికెట్‌పై భారీ మెజారిటీతో ఎన్నికైనందుకు ఆల్ ఇండియా మజ్లిస్ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మజ్లిస్ అధ్యక్షుడు బారిస్టర్ ఒవైసీ మాట్లాడుతూ, మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్-ముస్లిమీన్ ఎజెండాను అనుసరించాలని వార్డు నంబర్ 14 ఇత్తెహాదుల్-ముస్లిమీన్ యొక్క ఇతర వార్డుల ప్రజల ప్రాథమిక మరియు అభివృద్ధి సమస్యలను పరిష్కరించడానికి నిజాయితీగా ప్రయత్నించాలని మరియు అవసరమైతే, అసెంబ్లీ సభ్యుడు కార్వాన్ కౌసర్ మొహియుద్దీన్ మరియు సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మరియు మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్-ముస్లిమీన్ అగ్ర నాయకత్వం నుండి అవసరమైన సహాయం తీసుకోవాలని మరియు ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా దానిని బలోపేతం చేయాలని ముహమ్మద్ రఫీ కౌన్సిలర్‌ను ఆదేశించారు. ముహమ్మద్ షోయబ్, జాయింట్ సెక్రటరీ ముహమ్మద్ అహ్మద్ సిద్ధిక్ ముహమ్మద్ ఇష్తికార్ ఇతరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజా సేవల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య




**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ నగరంలో జిల్లా పరిపాలనాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా అమలు కావడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరడం, ప్రజలకు అందే సేవలు మరింత మెరుగుపడడం వంటి అంశాలపై ఆయన విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల పరిపాలనాధికారులు పాల్గొన్నారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య కూడా హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతి, ప్రజల నుంచి వచ్చిన వినతులు మరియు వాటి పరిష్కార చర్యలపై ఆమె వివరాలు అందించారు. ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించడానికి కృషి చేయాలని, పనితీరులో పారదర్శకత ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లాల వారీగా పనుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ అవసరమైన సూచనలు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి దిశగా ఈ సమావేశం ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# వీడిన చంద్రగ్రహణం



మన దేశంలో మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభమైన చంద్రగ్రహణం ముగిసింది. సాయంత్రం 6.47కు గ్రహణం వీడింది. తెలుగు రాష్ట్రాల్లో చంద్రగ్రహణాన్ని 6.20 నుంచి గ్రహణం ముగిసే వరకు వీక్షించారు. ఇక మళ్లీ ఇలాంటి చంద్రగ్రహణం 2028 జూలై 6న ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# హోలీ సంబరాలలో 15వ వార్డ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు



**వనపర్తి,నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో 15 వవార్డు మారెమ్మ కుంటలో హోలీ సంబరాల్లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ పాల్గొన్నారు ఈ మేరకు వార్డు ప్రజలు కృష్ణ పై రంగులు చల్లి హోలీ ఆనందాన్ని పంచుకున్నారు ఈ మేరకు హోలీ సందర్భంగా ప్రజలకు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు

# నేటి నుంచి రేణుక ఎల్లమ్మ జాతర



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని కుప్పానగర్ గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి 4, 6, 8 తేదీల్లో మూడు విడతలుగా జాతర ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటి రోజు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించడంతో పాటు సాయంత్రం బోనాలు సమర్పించనున్నారు. రాత్రి 'ఎల్లమ్మ నాటకం' తొలి భాగం ప్రదర్శించబడుతుంది. మార్చి 6న నిత్య పూజల అనంతరం ఎడ్లబండ్ల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, నాటకం రెండో భాగం ప్రదర్శించనున్నారు. మార్చి 8న ప్రత్యేక పూజలతో పాటు 'ఎల్లమ్మ జీవిత చరిత్ర' నాటకం ముగింపు భాగం ప్రదర్శించనున్నారు. గత 32 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు కోరారు.




# బ్లడ్‌మూన్‌ను చూశారా..



**సంపూర్ణ చంద్రగ్రహణం ఫస్ట్ ఫోటోను చూసేయండి..!**

ప్రపంచ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందు చేసింది. చంద్రగ్రహణం సందర్భంగా చందమామ పూర్తి రక్తవర్ణంలో దగదగ మెరిసిపోయింది. భారతదేశంలోని పలు ప్రాంతాలతో పాటు.. ఉత్తర అమెరికా, న్యూజిలాండ్, ఫిలిప్పీన్స్, కాలిఫోర్నియా సంపూర్ణచంద్రగ్రహణం స్పష్టంగా కనిపించింది. ఆయా దేశాలతో పాటు ఇండియాలో రక్తవర్ణంలో కనువిందు చేసిన చంద్రుడి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి..

# జిర్లపల్లి లో ఘనంగా హోలీ సంబరాలు



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల జిర్లపల్లి గ్రామంలో కులమతాలకు అతీతంగా,.పార్టీలకు అతీతంగా ఉదయం నుండి హోలీ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.. స్థానిక ప్రజాప్రతినిధులు యూవకులు రంగులు ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటు హోలీ సంబరాలు జరుపుకుంటున్నారు.. ఈ హోలీ సంబరాల్లో గ్రామ నూతన సర్పంచ్ అమరేశ్వరి శివమణి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు ఒకరినొకరు రంగులు పోసుకుంటూ స్థానిక యూవకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గ్రామ నూతన సర్పంచ్ ఐక్యత, ఆనందం నెలకొనాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై సంప్రదాయాలను పాటించారు.హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు,

# నల్లగండ్ల డివిజన్‌లో కాంగ్రెస్ జోరు పల్లపు సురేందర్ ఆధ్వర్యంలో భారీ చేరికలు



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:** నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు చోటుచేసుకున్నాయి. సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ మరియు రాజు నాయక్ సమర్థ నాయకత్వంలో నల్లగండ్ల మరియు గోపనపల్లి తండా గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో యువత కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా పల్లపు సురేందర్ వారికి కాంగ్రెస్ పార్టీ కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందనే నమ్మకంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారుపల్లపు సురేందర్ మాట్లాడుతూ.. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. "ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి. నల్లగండ్ల డివిజన్ సర్వతోముఖాభివృద్ధి కోసం మనమందరం కలిసికట్టుగా పనిచేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలమని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాకేష్, టిల్లు, శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రేమ్, నరేష్, సురేష్, మదన్ నాయక్, రవి నాయక్, సర్దార్, శ్రీనివాస్ నాయక్, దుర్గేష్ మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# జైపూర్ ఎస్టిపిపి లో జరుగుతున్న అంతర్గత యుద్ధం

## కోవర్టులుగా వ్యవహరిస్తున్న ఎస్టిపిపి అధికారులు



**జైపూర్,నేటిధాత్రి:**జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టిపిపి ఉన్నత అధికారుల మధ్య కోల్డ్ వార్ కాస్త ప్లాంట్ పరువు ప్రతిష్టలు రచ్చకెక్కియి. ప్లాంట్ ఈడి పై ప్రింట్ మీడియాలో జరుగుతున్న కథనాలే దీనికి సాక్ష్యం. నిష్పక్షపాతంగా పనిచేస్తున్న ప్లాంట్ ఈడిపై తప్పుడు ప్రచారం సరికాదని కొందరు అంటున్నారు. సంస్థ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సమయంలో ఉన్నత అధికారిపై సంస్థలోని చీడపురుగుల లోపాయ ఒప్పందాల ద్వారా విషపూరిత ప్రచారం చేయడం సముచిత అభిప్రాయం కాదని మరికొందరు అంటున్నారు. వృత్తిపరమైన విభేదాలు ఏమైనా ఉంటే సంస్థ ద్వారా ఎదుర్కోవాలని సింగరేణిలోని ఉన్నత అధికారులు కొందరు సూచిస్తూ...అబద్ధపు కథలను సృష్టించడం మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రింట్ మీడియా... ఇలా అనవసరపు కథనాలు ప్రచురితం చేయడం పట్ల ఆవేదన పడుతున్నారు. ఇది మంచి సంస్కృతి కాదని ఇలాంటి తప్పుడు కథనాలను సృష్టించిన వ్యక్తులను మీడియా ప్రోత్సహించ వద్దని విజ్ఞప్తి కూడా చేస్తున్నారు. జైపూర్ ఎస్టిపిపి లో గత పది నెలల కిందట ప్లాంట్ ఈడిగా నూతన అధికారి బాధ్యతలు చేపట్టారు. విధి నిర్వహణలో సంస్థ అభివృద్ధి కోసం తను అమలుపరిచే కఠినమైన ప్రవర్తనా నియమావళి కొంతమంది అధికారులకు ఇబ్బందికరంగా మారింది. అసలు విషయం ఏమిటంటే కొందరు అధికారులు పవర్ ప్లాంట్ లో దీర్ఘకాలికంగా విధులు నిర్వహిస్తున్నారు. ఇంకేముంది స్థానిక రాజకీయ నాయకుల పరిచయాలు,మీడియా ప్రతినిధుల పరిచయాలను ఆసరాగా చేసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ... వారి కన్నా పై అధికారి ఈడి మీద ఆజమాయిషి చెలయించాలని కుట్రలు పన్నుతున్నారని నమ్మ తగిన సమాచారం. ఈ క్రమంగానే తప్పుడు అభియోగాలు మోపుతూ... ఈడి స్థాయి అధికారి ఆధార్ కార్డు తో సహా అనవసరపు వివరాలు బయటకు తీసుకవచ్చి ఓ ప్రధాన ప్రింట్ మీడియాలో సృష్టించిన కథనమే సాక్ష్యం. దీనివలన సింగరేణి సంస్థ పరువును రచ్చ కీడుస్తున్నారని మండల వ్యాప్తంగా పెద్ద చర్చ కొనసాగుతుంది. సంస్థ అభివృద్ధికి తోడ్పడవలసిన ఉన్నత అధికారులు సైతం దిగజారిపోయి సింగరేణి సంస్థ ప్రతిష్టకు అంభంగం కలిగించినందుకు,సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని వారిపై ఎలాంటి చర్యలు చేపడుతుందా. అని వేచి చూడాల్సిందే!. మండలం మొత్తం ప్రశ్నించే ప్రశ్న ఏమిటంటే ప్లాంట్ ఈడి స్థాయి అధికారి నియామకానికి సంబంధిత విద్యార్హత,అనుభవం,నాయకత్వ నైపుణ్యం,ప్రాజెక్టు మేనేజ్మెంట్ నైపుణ్యం, నిర్ణయాధికారం,పూర్తిస్థాయి బ్యాక్ గ్రౌండ్ చెకింగ్ వివిధ అంశాలను చూడకుండా ప్లాంటుకు అధిపతిగా నియమిస్తారా?. ఇలాంటి తప్పుడు కథలు అల్లుతున్న అధికారులకు సంస్థపరంగా తగిన శిక్ష ఖాయమని కొందరు ఇప్పటికే హెచ్చరిస్తున్నారు. ప్లాంట్ లోని కొందరి అధికారుల కుట్రలు, కుతంత్రాలు,వారి చీకటి బాగోతాలు అతి త్వరలో వెలుగులోకి రానున్నాయని తెలిపారు.

# అన్నారం లో భారీ అగ్నిప్రమాదం

## అగ్నికి ఆహుతైన రెండు ఇండ్లు పూర్తిగా దగ్ధం...ఘటన స్థలాన్ని పరిశీలించిన కోటపల్లి ఎస్సై రాజశేఖర్



**మంచిర్యాల,నేటిధాత్రి:**కోటపల్లి మండలంలోని అన్నారం గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి తెప్పల సమ్మిరెడ్డికి చెందిన ఇల్లు పూర్తిగా కాలి బూడిదైనట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. మంగళవారం జరిగిన ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వివరాల్లోకి వెళితే ప్రమాదం సంభవించిన ఇంట్లో దూరికే శారదా (భర్త పోచన్న),అంజలి (భర్త సమ్మయ్య) అనే ఇద్దరు మహిళలు అద్దెకు ఉంటున్నారు. వీరు కూలీ పనులకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రమాదంలో సుమారు 6 లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు వివరాలు వెల్లడించారు. తిప్పల సమ్మిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దహనమై ఉంటుందని ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు.

# హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నూతన గ్రామ సర్పంచ్



**జహీరాబాద్,నేటిధాత్రి:**ఝరాసంగం మండల తుమ్మనపల్లి గ్రామ నూతన సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ హోలీ పండుగ సందర్భంగా గ్రామ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ ఆనందం, ఐక్యత, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. రంగుల పండుగగా ప్రసిద్ధి చెందిన హోలీ మన జీవితాల్లో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ పండుగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. సమాజంలో ప్రేమాభిమానాలు పెంపొందించే ఈ పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడిగా ప్రజలతో కలిసి ప్రతి ఆనంద క్షణాన్ని పంచుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.

# సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో హోలీ సంబరాలు



**సిరిసిల్లటౌన్,నేటిధాత్రి:** సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో మహేష్ బి.గితే ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు పోలీసు ఉద్యోగుల మధ్య జరుపుకోవడం జరిగినది. జిల్లా ఎస్పీ మహేష్ బిగితే మాట్లాడుతూ... సిరిసిల్ల జిల్లా ప్రజలందరికీ హోలి శుభాకాంక్షలు తెలుపుతూ.. ప్రతి ఒకరు తమ స్నేహితుల మధ్య ఆనందాలతో సంతోషాలతో హోలీ పండుగ జరుపుకోవాలని అంతేకాకుండా ఎవరికి ఇబ్బంది తలపెట్టకుండా హోలీ జరుపుకోవాలని తెలిపారు. అంతేకాకుండా చిన్నపిల్లలు గాని యువకులు గాని చెరువులు కుంటలకు నది తీర ప్రాంతాలకు వెళ్లకూడదని దానివల్ల ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరిస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచికి జయం భారతీయ సంస్కృతికి సజీవ ప్రతిబింబం హోలీ

## అంగన్వాడీ టీచర్ ఎల్దండి వెన్నెల




**మొగుళ్ళపల్లి,నేటిధాత్రి:**భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావని, అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయని అంగన్వాడీ టీచర్ ఎల్దండి వెన్నెల అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం అంగన్వాడీ టీచర్లు పిల్లలతో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని 4వ అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించిన హోలీ వేడుకలను ఉద్దేశించి అంగన్వాడీ టీచర్ ఎల్దండి వెన్నెల మాట్లాడారు. హిందువులు జరుపుకునే మహోన్నత పండుగల్లో 'హోలీ' ఒకటని, శిశిర ఋతువుకు వీడ్కోలు పలుకుతూ..వసంతాన్ని ఆహ్వానించే ఈ రంగుల పండుగ, భారతీయ జీవన శైలిలో ఆనందం, ఐక్యత, భక్తి అనే విలువలను సమగ్రంగా ప్రతిబింబిస్తుందన్నారు. హోలీ పండుగకు ఆధారం ప్రహ్లాద–హిరణ్యకశిపుడు–హోలిక పురాణ గాథ అని తెలిపారు. అహంకారానికి ప్రతీకగా నిలిచిన హిరణ్యకశిపుడి దురహంకారాన్ని, భక్తి, శక్తి ఎలా జయించిందో ఈ కథ తెలియజేస్తుందన్నారు. హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి జయమనే సందేశం తరతరాలకు అందుతోందన్నారు. ఈ గాథ భక్తి పరాక్రమాన్ని మాత్రమే కాకుండా, అధికార దుర్వినియోగం ఎంత శక్తివంతమైనదైనా సత్యం ముందు నిలబడలేదనే నైతిక బోధనను కూడా ఇస్తుందన్నారు. హోలీ అంటే రంగులని, కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉందని, పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోందన్నారు. హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవని, ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించిందని, ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోందన్నారు. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుందన్నారు. రంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుందని, మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుందన్నారు. నాగరీకరణ, వేగవంతమైన జీవనశైలి మధ్య మనిషి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడని, అలాంటి పరిస్థితుల్లో హోలీ ఒక సామాజిక థెరపీలా పనిచేస్తుందన్నారు. "హ్యాపీ హోలీ" అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోవడం, చిన్న, చిన్న విభేదాలను మరిచి క్షమాపణలు కోరుకోవడం, ఇవన్నీ మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. అయితే రసాయన రంగుల అధిక వినియోగం, నీటి వృథా, అసభ్య ప్రవర్తన వంటి ప్రతికూల అంశాలు హోలీ అసలైన ఆత్మను దెబ్బతీస్తున్నాయన్నారు. అందుకే సహజ రంగులతో, సుస్థిర విధానాలతో హోలీని జరుపుకోవాలన్నారు. భారతదేశం వైవిధ్యానికి ప్రతీకని, భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ అని, ఇది కేవలం రంగుల సంబరం కాదని, భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనమన్నారు. ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలన్నారు. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దామని, సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదామని, విభేదాలను మరిచి హృదయాలను కలుపుదామని, ఎందుకంటే హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు..మనసుల కలయిక అని, హోలీ అంటే సంబరం మాత్రమే కాదు–సంస్కృతి సజీవతని, రంగుల పండుగ మన దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా అంగన్వాడీ టీచర్లు మోటే రజిత, బత్తిని లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో హోలీ సంబరాలు

## సాంప్రదాయంగా హోలీ సంబరాల్లో పాల్గొన్న మహిళలు



**కేసముద్రం,నేటిధాత్రి:**కులం, మతం తారతమ్యాలు లేకుండా స్నేహ బంధాన్ని పెంచే ఈ హోలి రంగుల హరివిల్లు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కుటుంబ భారాలను మరిచిపోయి, స్నేహాన్ని స్నేహితులను గుర్తు చేసుకుంటూ అందరితో మమేకమై జరుపుకునేదే ఈ హోలీ. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతిలో కేసముద్రం విలేజ్లో మహిళలు అత్యంత ఉత్సాహంగా గల్లీ మొత్తం హోలీ సంబరాలు జరుపుకున్నారు. ప్రతిరోజు ఒంటింటికే పరిమితమై ఇంట్లో ఉన్నవారందరి అవసరాల నిమిత్తం క్షణం తీరిక లేకుండా ఇంట్లో పనులలో నిమగ్నమై ప్రతిరోజు అలసిపోయి ఉంటారు. ఈ హోలీ పండుగ రోజు ఆ గల్లీలో మహిళలు వారి ఆనందాలకు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా ఎంతో ఉత్సాహంగా ఆడుతూ పాడుతూ రంగులు చల్లుకుంటూ అందరితో స్నేహభావంగా పలకరించుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ రంగుల హోలీ పండుగ ఎంతో ఉత్సాహంగా జరుపుకున్న ఈ గల్లీలో మహిళలు మంగళవారం చంద్రగ్రహణం ఉండడంతో వారి ఆనందాలకు కాస్త అంతరాయం కలిగినట్టుగా నిరుత్సాపడ్డారు ఉన్న ఈ కొద్ది సమయంలో వారు సంవత్సరం కాలం సరిపోయేలా ఆనందాలు పంచుకున్నారు వీరి ఆనందాలు ఇలాగే సంవత్సరం కాలం పాటు వీళ్ళ జీవితాల్లో కొనసాగాలని మరొక్కసారి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





# ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు దుర్మార్గం



**జహీరాబాద్,నేటిధాత్రి:**ఇరాన్‌పై అమెరికా మరియు ఇజ్రాయెల్ చేస్తున్న దాడులను ఝరాసంగం మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బానీ వ్యతిరేకించారు. హౌఈ దాడిలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా ఖమేనీ మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హౌఈ సందర్భంగా, అమెరికా మరియు ఇజ్రాయెల్ ఇస్లామిక్ దేశాలపై నిరంతర దాడులను, ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్నాయని ఆయన ఏకగ్రీవంగా ఖండించారు. హౌఅమెరికా మరియు ఇజ్రాయెల్ ఇతర దేశాలపై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడాన్ని ఆయన ఖండించారు. హౌఐక్యరాజ్యసమితి వెంటనే అమెరికా మరియు ఇజ్రాయెల్‌పై చర్యలు తీసుకొని ప్రపంచ శాంతిని నెలకొల్పాలని ఆయన పేర్కొన్నారు

# బెల్లాపూర్ ఆశ్రమం నుంచి పాదయాత్ర హద్నూర్ చేరిక, భక్తితో స్వాగతం




**జహీరాబాద్,నేటిధాత్రి:**నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మనూర్ మండలం బెల్లాపూర్ ఆశ్రమం నుంచి ప్రారంభమైన పాదయాత్ర, పల్లకీసేవ జహీరాబాద్ నియోజకవర్గ న్యాల్కల్ మండల హద్నూర్ గ్రామానికి చేరుకుంది. మార్చి 5న జరగనున్న 47వ వార్షిక అమరతిథి సందర్భంగా ఈ యాత్ర నిర్వహిస్తున్నారు. గ్రామస్థులు నిండుకుండలతో ఘన స్వాగతం పలికి, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దత్తగిరి ఆశ్రమంలో భజనలు, కీర్తనలు, ప్రవచనాలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. ఈ పాదయాత్ర భక్తి, సంప్రదాయం, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

# నేటి నుండి నాగులమ్మ మహా జాతర

**ఆదివాసీ పూజారులు ,వడ్డే లతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నాగులమ్మ ను తర తరాలుగా ప్రకృతి దేవత గా.... ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు .......మార్చ్ 5 న నిండు జాతర,నాగులమ్మ-పగిడిద్ద రాజుల కళ్యాణం,అగ్నిగుండాలు..అలరించనున్న ఆదివాసీ దింసా,గుస్సాడి నృత్యాలు కార్య క్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి**



**మంగపేట:నేటిధాత్రి:** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సా పూర్ గ్రామం లో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఘనం గా నిర్వహించ నున్నారు .ప్రతి రెండేళ్ల కోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారం లో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీ గా వస్తుంది.పూజ కార్య క్రమ వివరాలను బాడిశ.రామకృష్ణ స్వామీజీ తెలియ జేసారు.మార్చ్ 03 న మండె మెలుగుట కార్యక్రమం తో జాతర ప్రారంభ మవుతుందని,మార్చ్ 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండోర్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు




ప్రత్యేక పూజలు చేస్తారు,అదేసమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేసి నాగులమ్మ ఆలయం వద్ద కు తీసుకు వొచ్చి ప్రతిష్టిస్తారు.మార్చి 5 న నిండు జాతర.అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం(వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్య క్రమాన్ని నిర్వహిస్తారు.రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రోక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తారు.జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం.తెల్ల వారు జామున 3 గంటల సమయం లో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది.మార్చి 6 న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని,మార్చి 7 న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందని తెలిపారు.

# నిమ్జ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశం



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్జ్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిమ్జ్ తొలి దశలో స్వాధీనం చేసుకున్న భూముల సరిహద్దుల గుర్తింపు, పెంచింగ్ పనులు, సమీప రహదారుల అభివృద్ధి, నిమ్జ్‌కు అనుసంధానించే ప్రధాన మార్గాల విస్తరణ వంటి అంశాలపై నిమ్జ్, టీజీఐఐసీ అధికారులు, సర్వే మరియు రెవిన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.కలెక్టర్ తెలిపారు, నిమ్జ్‌లో మౌలిక వసతులు కల్పించడానికి ఎస్ఆర్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలన్నారు.లే అవుట్ అభివృద్ధి కోసం పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలని, లే అవుట్



ప్రకారం రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి భూములలో హద్దు రాళ్ళను వేయాలని ఆదేశించారు. మునుపు భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించగా, పని ఆలస్యంగా ప్రారంభించకపోవడం వల్ల పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ఇప్పుడు అభివృద్ధి పనులు ప్రారంభించనుండడంతో, పంటలు వేసిన ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలని, తదుపరి పంటలు వేయకుండా చూడమని తెలిపారు. సర్వే శాంతియుత వాతావరణంలో, ఏ ఆటంకం లేకుండా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సర్వే సమయంలో హద్దురాళ్లను ఎవరూ తొలగించరాని విధంగా హెచ్చరించారు;ఎవరైనా చేస్తే చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు.సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తాహిల్దార్లతో సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.అదనంగా, సంగారెడ్డి నియోజకవర్గంలోని మున్సిపల్ పట్టణాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు కావాల్సిన పాలనాపరమైన అనుమతులను వెంటనే మంజూరు చేయాలని కలెక్టర్‌ను అభ్యర్థించారు. పట్టణ పాఠశాలల వసతి గృహాల్లో సానిటేషన్, టాయిలెట్ సమస్యలపై కూడా ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. కలెక్టర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్,నేటిధాత్రి:**

జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మున్సిపల్ కమిషనర్ & అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి నూతనంగా జహీరాబాద్ మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని .రానున్న రంజాన్ పర్వదిన సందర్భంగా పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని ,ముఖ్యంగా ప్రార్ధన మందిరాల వద్ద పరిశుభ్రత ,ప్రత్యేక వీధి దీపాలు ఏర్పాటు , రాబోయే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని , అదేవిదంగా పెండింగ్ టాక్స్ (బకాయిలను) వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జైతు రామ్,మున్సిపల్ అధికారులు , కౌన్సిలర్ లు తంజీమ్,గౌస్ గోరి,జాకీర్, జాహేద్ అలీ ,మహిపాల్ యాదవ్,దీపక్,మాజీ కౌన్సిలర్ లు నామ రవికిరణ్ , అబ్దుల్లా, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# పాస్టర్లపైదాడి నిందితుడిపై కేసు నమోదుకు క్రైస్తవ సంఘాల డిమాండ్



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని అనేగుంట గ్రామంలో శనివారం నాడు పాస్టర్ సంజీవ్, పాస్టర్ సురేష్ తమ బృందంతో కలిసి బహిరంగ సువార్త ప్రకటించడానికి వెళ్లారు. సువార్త ప్రకటిస్తున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన రాకేష్ అనే వ్యక్తి దైవ దూషణ చేస్తూ, సేవకులను బూతు మాటలతో దూషిస్తూ వారిపై దాడికి దిగాడు. క్రైస్తవ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడి, అగౌరవపరిచిన రాకేష్ పై భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు, మత స్వేచ్ఛ హక్కులను కాలరాస్తూ దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, తగిన శిక్ష వేయాలని క్రైస్తవ సంఘాల నాయకులు సోమవారం నాడు జహీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అనేగుంట గ్రామంలో పాస్టర్లపై జరిగిన ఈ దాడి అమానుషమని వారు పేర్కొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాము

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విజయ్ నాయుడు**



**చర్ల ,నేటిదాత్రి:**చర్ల మండలంలో ఇటీవల కాలంలో చిరకాల మిత్రుడు గొంపల్లి గ్రామానికి చెందిన మచ్చ నాగేంద్రకుమార్ అకాల మరణం చెందడం జరిగింది మరణించిన మిత్రుని కుటుంబానికి చర్ల మండలం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విజయ నాయుడు ఆధ్వర్యంలో మిత్ర బృందం 1998 మరియు 1999 టెన్త్ బ్యాచ్ తరుపున నాగేంద్ర కుమార్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 54వేల ఐదువందలు రూపాయలు ఇవ్వడం ఆ కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో విజయ నాయుడు వల్లె వెంకటరావు కిరణ్ కుమార్ ఖజ్జం విజయభాస్కర్ పాపారావు కొర్సా శ్రీనివాస్ గుంటుపల్లి నరేష్ పాల్గొన్నారు

# బాలాజీ విద్యాసంస్థలలో హోలీ సంబరాలు



**నర్సంపేట,నేటిధాత్రి:**బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్,అక్షర దస్కూల్లో సోమవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి గారు, ట్రెజరర్‌డాక్టర్ ఏ. వనజ మేడమ్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్.ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ హోలిని రంగుల పండుగ అని పిలుస్తారన్నారు. హోలి అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అన్నారు. హోలి పండుగ చెడుపై మంచి, అబద్దం మీద సత్యం,దు:ఖంపై సంతోషం సాధించిన విజయాన్ని సూచిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు రంగులు చల్లుకొని ఆనంద డోలికల్లో తేలియాడారు.ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. జ్యోతి గౌడ్,అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ జి.భవాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వార్డుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

**నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ కౌన్సిలర్ లతో వార్డుల్లో పర్యటించిన చైర్ పర్సన్ పెండెం**



శ్రీలక్ష్మీరామానంద్ హామీ ఇచ్చారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 17, 9వ వార్డుల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్,సంబంధిత అధికారులతో కలిసి తో కలిసి చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్,వైస్ చైర్మన్ గంధం నరేందర్ లు పర్యటించారు. 17వ వార్డు మరియు 9వ వార్డుల్లో అవసరమైన సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణ పనులు చేపట్టి, నీటి సమస్య, పారిశుద్ధ పనులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి వార్డులను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.అర్హులందరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే పథకాలు అందిస్తామని తెలిపారు.వార్డుల్లో ఎక్కడ సమస్య ఉన్న వెంటనే స్పందించి తమదృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, జూలూరి కావ్య, వాటర్ సప్లై కొల్లూరి రంజిత్, వార్డు జవాన్ మాదాసి భరత్, మాజీ కౌన్సిలరు మేర్గు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ పేరం బాబు రావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్ భాయ్, 9వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల వీరస్వామి, మేరుగు కిరణ్, ఆకుల శ్రీను, దండు నవీన్, బండారు శివ, నామాసు వెంకటేశ్వర్లు, సల్మాన్, సాయి, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ పండుగ వేడుకలు....

**సావిత్రిబాయి పూలే మహిళా కార్మిక సంఘం అధ్యక్షురాలు పార్వతీ నేత**



**జహీరాబాద్,నేటిధాత్రి:**

హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ లో తోటి మహిళలతో కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్న సావిత్రిబాయి పూలే మహిళా కార్మిక సంఘం అధ్యక్షురాలు పార్వతీనేత హోలీ పండుగను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళా కార్మికులు అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలందరూ సుఖత సంతోషాలతో తమ జీవితాలలో రంగురంగుల ఇంద్రధనస్సును వెల్లివిరిసేలా ఉండాలని ముఖ్యంగా మహిళా సోదరీమణులు అందరూ సంఘటితంగా ఉంటూ ఇలాంటి పండగలు ఉన్నంతలోనే సంతోషంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు తనతోపాటు వీధిలోని మహిళా సోదరిమణులు అందరూ పాల్గొన్నారు,

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తల్లి మృతి



**కల్వకుర్తి,నేటిధాత్రి:**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాతృమూర్తి గుర్కా మంగమ్మమంగళవారం చనిపోయిన విషయం తెలిసి వారి స్వగ్రామం కడ్తాల మండలం చెల్లంపల్లి గ్రామ పంచాయతీలో ఆమె మృతదేహానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే గారితో పాటుగా వివిధ మండలాల ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముగిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరం..

**అగ్రనేత రాహుల్ గాంధీ ని కలిసిన డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి కుటుంబం...**




**రామకృష్ణాపూర్,నేటిధాత్రి:**వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్ లో తెలంగాణ రాష్ట్ర జిల్లాల కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల కోసం నిర్వహించిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ) అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యక్రమాలు, జిల్లా రాజకీయ పరిస్థితులపై స్వల్పంగా రాహుల్ గాంధీ తో చర్చించినట్లు రఘునాథ్ రెడ్డి తెలిపారు. శిక్షణ శిబిరం తర్వాత పార్టీ నాయకులకు సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట విధానాలు, ఎన్నికల వ్యూహాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు నాయకులు పేర్కొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను వింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం.బ్లడ్ షుగర్ మానిటర్స్

### మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

### పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్తాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు షుగర్‌ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్‌ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం-పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2 నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలు తాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓట్స్ ను రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. మిస్ చేసుకోకుండా తినండి..!

మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఇలా అనేక రకాలుగా ఓట్స్ మనకు సహాయపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఓట్స్ ను ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ దాదాపు 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. అలాగే ఓట్స్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ ధమనుల ఆరోగ్యానికి మద్దతును ఇస్తుంది. దీంతో సిస్టోలిక్ బిపి అదుపులో ఉంటుంది. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల



సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బరువు తగ్గాలంటే..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఓట్స్ లో మెగ్నిషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు.విటమిన్ సప్లిమెంట్లు

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..?

## అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అవకాడో, బెర్రీ పండ్లు..

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..?

## అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్దతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం




వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

### ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్దతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.
అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.





# కొమ్మాల జాతర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా రవీందర్‌రెడ్డి



- ఉత్సవ కమిటీని ప్రకటన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
- కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవ కమిటీ ప్రకటన
- ఈనెల 9 వరకు ఉత్సవ కమిటీకి జాతర బాధ్యతలు

నర్సంపేట /గీసుకొండ: నేటిధాత్రి:
వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో గల కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా వీరాటి రవీందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రకటించారు. కమిటీ ఎంపిక ప్రకటనను జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామంలో గల కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు నేడు 3 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీ కొమ్మాల లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవ కమిటీని ఎంపిక చేశారు. ఈ నూతన ఉత్సవ కమిటీలో 14 మంది సభ్యుల పేర్లను ఎండోమెంట్ శాఖ ప్రకటించింది. ఈనెల 2 నుండి 9 వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ఉత్సవ కమిటీలో వీరాటి రవీందర్ రెడ్డి,అజ్మీర సమ్మయ్య, కందారి సంతోష్, హలావత్ వీరన్న, మంద రమేష్, బధావత్ రమేష్, ఊరుగొండ రాజు, లాడే రాజేశ్వర్ రావు, గోనెల మల్లేష్, మండల నరేష్,మార్తాల రాజు, దుకిరే వినయ్, మామూనూరి వనిత, నాగిరెడ్డి నాగన్నలను ప్రకటిస్తూ కొమ్మాల లక్ష్మి నరసింహస్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రసాద్ తో పాటు రాష్ట్ర,జిల్లా దేవాదాయ శాఖ, సంబంధిత శాఖలకు జీవో కాపీలతో ఆదేశించింది.

**కొమ్మాల జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా వీరాటి రవీందర్ రెడ్డి**

గీసుకొండ మండలం కొమ్మాల గ్రామ శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తూ జీవో జారీ చేయగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఉత్సవ కమిటీని ఎంపిక చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్ గా వీరాటి రవీందర్ రెడ్డి, సభ్యులుగా అజ్మీర సమ్మయ్య, కందారి సంతోష్, హలావత్ వీరన్న, మంద రమేష్, బధావత్ రమేష్, ఊరుగొండ రాజు, లాడే రాజేశ్వర్ రావు, గోనెల మల్లేష్, మండల నరేష్,మార్తాల రాజు, దుకిరే వినయ్, మామూనూరి వనిత, నాగిరెడ్డి నాగన్న పేర్లను కమిటీలో ప్రకటిస్తూ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొమ్మాల జాతర ఉత్సవాలలో భక్తులకు ఇలాంటి కలగకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.


**జాతరలో ఏలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు**

శ్రీ కొమ్మాల లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు, ఉత్సవాల నేపథ్యంలో జాతరకు వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు జాతర ఉత్సవ కమిటీ పనిచేస్తుందని పేర్కొన్నారు.

**నేడు నూతన కమిటీ ప్రమాణ స్వీకారం..**

శ్రీ కొమ్మాల లక్ష్మి నరసింహస్వామి జాతర హోలీ పండుగ రోజు నుండి 9 వ తేదీ వరకు వారం రోజులపాటు సాగే ఉత్సవాల నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు,ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఉండేందుకు గాను చైర్మన్ తో పాటు 14 మంది సభ్యుల ఉత్సవ కమిటీని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సోమవారం ప్రకటించారు. కాగా నూతనంగా ఎన్నికైన ఉత్సవ కమిటీ మంగళవారం దేవాలయంలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

# తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు



- అమెరికా నెత్తిన భారీగా భారం పడడం ఖాయం
- ఇప్పటికే 7వేల కోట్లు ఖర్చయినట్లు అంచనాలు

వాషింగ్టన్, నేటిధాత్రి:
'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను అంటే భారత కరెన్సీలో దాదాపు రూ. 7వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 5,700 కోట్లకు పైమాటే వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే.

ప్రస్తుతం అమెరికా–ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే‘ అని అమెరికా మేధో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన

హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల అంటే దాదాపు రూ. 3.1 లక్షల కోట్లకు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ. 59 కోట్లు చొప్పున ఖర్చవుతుందట. అమెరికా–ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియా లో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతోందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత అన్న భయాలు కలుగుతున్నాయి. ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బ్జడెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం.

# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

- ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం
- కమేనీ కదలికలను గుర్తించి.. పక్కాగా బాంబింగ్



వాషింగ్టన్, నేటిధాత్రి:
ఆధునిక యుద్ధవిద్యలో ఇప్పుడు పక్కాగా సమాచార సేకరణ, దానిని అమలు పర్చడంలో అమెరికా–ఇజ్రాయెల్ విజయం సాధించాయని విదేశీ వార్తా సంస్థలు చెబుతున్నాయి. ముఖ్యంగా పక్కా ప్లాన్‌తో దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతమొందించడం సంచలనం సృష్టించింది. ఖమేనీ ఎక్కడ ఉంటారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు..? తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారన్న ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది. మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందని అంటున్నారు. కొన్నేళ్లక్రితమే సుప్రీంలీడర్‌ను తమ టార్గెట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు. టెహ్రాన్‌లోని పెస్టర్ స్ట్రీట్ సమీపంలోని సుప్రీంలీడర్‌కు చెందిన కాంపౌండ్‌లో రోజువారీ కార్యకలాపాలను, ఖమేనీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది వాహనాలను పార్క్ చేసిన ప్రదేశాలను ఒక కెమెరాతో నెతన్యాహు ప్రభుత్వం నిత్యం గుర్తించేదని ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున శనివారం తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది. ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్–యూఎస్ఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక మీడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ మీడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.

# హార్ముజ్ జలసంధి మూతతో ఆయిల్ తిప్పలు!

డెస్క్, నేటిధాత్రి:
పిల్లికి చెలగాటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్ముజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి.

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది. ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్‌పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం,



ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్ముజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ. 10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ. 1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హార్ముజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహాల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వు సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్ముజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్ముజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుందనుకోవడానికి లేదు. అందువల్ల భారత్ సంయమనంతో ముందుకు సాగాల్సి ఉంటుంది.

# క్షేమంగా ఇండియా చేరుకున్న పివి సింధు

### బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగిన షట్లర్




బెంగళూరు, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దుబాయ్‌లో చిక్కుకుపోయిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధు ఎట్టకేలకు భారత్ చేరుకున్నారు. మంగళవారం ఆమె బెంగళూరు ఎయిర్‌పోర్టులో దిగారు. ఈ విషయాన్ని సింధు 'ఎక్స్'లో వెల్లడించారు. సురక్షితంగా బెంగళూరుకు చేరుకున్నా. గడిచిన కొన్ని రోజులు అత్యంత అనిశ్చిత పరిస్థితులు ఎదుర్కొన్నా. ఎట్టకేలకు ఇంటికి చేరుకోగలిగా. ఈ క్లిష్ట సమయంలో మమ్మల్ని సురక్షితంగా చూసుకోవడం కోసం దుబాయ్ అధికారులు, ఎయిర్‌పోర్టు సిబ్బంది, ఇమిగ్రేషన్ అధికారులు అందించిన సేవలను మాటల్లో చెప్పలేను. వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ప్రస్తుతం విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నా. రీసెట్ అయ్యాక నా భవిష్యత్తు ప్రణాళికల గురించి ఆలోచిస్తా అని సింధు తన పోస్టులో రాసుకొచ్చారు. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం గతవారం ఇంగ్లాండ్ బయల్దేరిన సింధు.. అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ ఘర్షణల కారణంగా దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఉద్రిక్తతల నేపథ్యంలో గత శనివారం నుంచి విమాన సర్వీసులు రద్దు కావడంతో ఆమె ప్రయాణం ఆగిపోయింది. అప్పటినుంచి దుబాయ్‌లోనే సురక్షిత ప్రాంతంలో ఉండాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే యూఏఈ, భారత్ అధికారుల సమన్వయంతో అక్కడ చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేశారు. దీంతో సింధు బెంగళూరుకు చేరుకున్నారు. ఇదిలాఉండగా.. ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మంగళవారం ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో సింధు పాల్గొనడంపై అనిశ్చితి నెలకొంది. ప్రస్తుత పరిణామాల్ని నిశితంగా గమనిస్తోన్న ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ).. ప్రయాణ ఆటంకాల కారణంగా క్రీడాకారులు ఆలస్యంగా వస్తే షెడ్యూల్‌లో మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై అధికారిక ప్రకటనేదీ రాలేదు.


# విరుచుకు పడుతున్న ఇరాన్

### బహ్రెయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం



టెహ్రాన్, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో తాజా ఘర్షణలు నాలుగో రోజుకు చేరాయి. ఇజ్రాయెల్–అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలోని అమెరికా ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేశామని మంగళవారం ఇరాన్ ప్రకటించుకుంది. డ్రోన్లు, క్షిపణులతో కమాండ్ సెంటర్, కేంద్ర కార్యాలయాన్ని దెబ్బతీశామని వెల్లడించింది. 20 డ్రోన్లు, మూడు క్షిపణులతో టార్గెట్లను ఢీకొట్టాం. దాంతో ఆ ప్రాంతంలో ఇంధనాన్ని నిల్వ చేసే ట్యాంకులకు మంటలు అంటుకొని ఆ ప్రాంతమంతా పొగ అలముకుందని ఇరాన్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అందుకోసం డ్రోన్ల గుంపును పంపినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే.. బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. ఎరుపు రంగు మార్కింగ్‌లో ఉన్న భవనాలు, ఆ పక్కనే ఉన్న ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలి. కనీసం 300 మీటర్లు దూరంగా వెళ్లండి. ఆ భవనాలన్నీ హెజ్‌బొల్లా స్థావరాలకు దగ్గర్లో ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొంది.

# హార్ముజ్ జలసంధి మూసివేత



- ఎవరైనా వెళితే పేల్చేస్తాం
- ఇరాన్ వార్నింగ్‌తో చమురు సంక్షోభం

టెహ్రాన్, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది. హోర్ముజ్ జలసంధి ని మూసివేశామని, నౌకలు దానిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. హోర్ముజ్.. ప్రపంచ ఇంధనానికి జీవనాడి వంటిది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదోవంతు రవాణా అవుతోంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయం అయినా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజ లాడిస్తుంది. ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇంతటి కీలకమైన జలసంధి మూసుకుపోతే.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ఇప్పటికే ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు ధరలు భగ్గుమంటు న్నాయి. కాగా.. అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే హోర్ముజ్‌ను మూసివేసినట్లు ప్రకటించింది. డేటా అండ్ అనలిటిక్స్ సంస్థ కెప్లర్ గణాంకాల ప్రకారం.. సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఇప్పటికే ఈ హోర్ముజ్ నుంచి వెళ్లేందుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు హోర్ముజ్ తూర్పువైపున 60 ట్యాంకర్లు వేచిచూస్తున్నాయి. ఇదిలాఉంటే, ఫిబ్రవరి మధ్యలో సైనిక విన్యాసాల కోసం జలసంధిలో కొంతభాగాన్ని ఇరాన్ మూసివేయగా.. అప్పుడు చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999